# నిజం చెప్పుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 11-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 168 | పేజీలు: 4 | వెల: రూ.1/-



వేములపల్లి లో కారు అతివేగం 20 గొర్రెలు మృతి 3

రాజపేట లో రైతు కారె నవీన్ ఆత్మహత్యాయత్నం

పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే యత్నం

పోలీసుల రంగ ప్రవేశంతో తప్పిన ప్రమాదం 4


# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ



## గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్

- పలు అంశాలపై అధికారులతో చర్చ
- సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

హైదరాబాద్,ఆగస్టు10( **నిజం చెపుతాం న్యూస్** )

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది.

➢ మిగతా 2వ పేజిలో..

- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
- విధివిధానాలపై కసరత్తు

**హైదరాబాద్,ఆగస్ట్10( నిజం చెపుతాం న్యూస్**

ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు.



శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

## మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం

- అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం
- కుప్పస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

**బాపట్ల,ఆగస్ట్10(( నిజం చెపుతాం న్యూస్ )**

రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

## కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం

- ఆ పని రేవంత్ చూసుకుంటారు
- బిఆర్ఎస్,బిజెపి విలీనం అంతా ట్రాష్
- బిఆర్ఎస్ ఔట్‌డేటెడ్ పార్టీ అన్న బండి

**హైదరాబాద్,ఆగస్ట్10( నిజం చెపుతాం న్యూస్ )**



మాజీ మంత్రి కేటీఆర్ కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

## ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

- నాలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే ముందుకు వచ్చారు
- రిజర్వేషన్ల అమలుకు ప్రధాని మోడీ నిర్దుష్ట హామీ
- రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి
- ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ

**న్యూఢిల్లీ,ఆగస్ట్10( నిజం చెపుతాం న్యూస్ )**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు.



## బంగ్లాలో మరోమారు అల్లర్లు

- సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు
- తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన
- ధాకా,ఆగస్ట్10( నిజం చెపుతాం న్యూస్ )

బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా

➢ మిగతా 2వ పేజిలో..

## బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

- సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం
- 61మంది ప్రయాణికుల దుర్మరణం

➢ మిగతా 2వ పేజిలో..

## దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- అవగాహనా వాకథాన్‌లో హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్ట్10( నిజం చెపుతాం న్యూస్ )**

: దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, చదువుకున్న వారు సైతం మోసపోతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

➢ మిగతా 2వ పేజిలో..



## గురుకుల విద్యార్థుల మరణాలపై బిఆర్ఎస్ ఆందోళన

- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న ఎమ్మెల్యే సంజయ్
- పేద పిల్లల ప్రాణాలంటే లెక్క లేదన్న ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,ఆగస్ట్10నిజం చెపుతాం న్యూస్**

:గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు మంచాన పడ్డ మన్యం అని వార్తలు చూసేవాళ్లం.

# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

➢ మొదటి పేజీ తరువాయి

హాజరయ్యారు. తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్ధిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండింగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

# కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం

➢ మొదటి పేజీ తరువాయి

సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమిలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చా లా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎవరనేది జాతీయ అధ్యక్షుడు నడ్డా డిసైడ్ చేస్తారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయమే పార్టీకి శిరోధార్యమని చెప్పారు. కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. హైకమాండ్ ఎవర్నిబీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం

➢ మొదటి పేజీ తరువాయి

ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన

మహనీయుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ

అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయకుండా ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం.. ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు పోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా. తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని. వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలి' అని అన్నారు.

# దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

➢ మొదటి పేజీ తరువాయి

4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని అనిత తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక సామాజిక మాధ్యమాలు, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు. లోన్‌యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయ బృందం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. రోజుకు 5 నుంచి 6 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు, ఐఏఎస్‌లు.. ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్.. మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సీపీ కోరారు.

# ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు నిరసన దీక్ష

## దీక్షకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీభావం

**జగిత్యాల,ఆగస్ట్10** (నిజం న్యూస్)

జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం నిరసన దీక్షలో పాల్గొనడం బాధాకరమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని 8వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. అనేక విషయాలపై అవగాహన కలిగి సమాజాన్ని మేల్కొలిపే స్థానంలో జర్నలిస్టులు ఉన్నారన్నారు. వారికి ఉండే అనేక ఇబ్బందులను, ఆర్థిక పరిస్థితులను అధిగమించి జర్నలిస్టులుగా కొనసాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం ఇండ్ల పట్టాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి తాను మంత్రిగా ఉన్న సమయంలో ధరూర్ క్యాంప్‌లో ప్రతి జర్నలిస్టుకి రెండు గంటల స్థలాన్ని కేటాయించాలని భావించి గతంలో ప్రతిపాదనలు పెట్టామన్నారు. కలెక్టర్‌తో మాట్లాడామని.. కేటీఆర్ సైతం కలెక్టర్‌తో మాట్లాడారని తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనుకుంటే పెద్ద అడ్డం కాదన్నారు. వారు ఎవరికీ శత్రువులు కాదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుగా లేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా ఉండకపోవచ్చన్నారు. కలెక్టర్ ఈ విషయంలో దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాలని కోరారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, హరి చరణ్ రావ్, లోక బాపురెడ్డి, గోస్కుల జలేందర్, గాదె మాధవరావు సైతం దీక్షకు మద్దతు తెలిపారు.

# గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

➢ మొదటి పేజీ తరువాయి

అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిర ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు

ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# బంగ్లాలో మరోమారు అల్లర్లు

➢ మొదటి పేజీ తరువాయి

చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

- **సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం**
- **61మంది ప్రయాణికుల దుర్మరణం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్10(** (నిజం న్యూస్)

బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడించింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే ఫైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వలిగొండ ఆగస్టు 10 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణ కేంద్రంలో స్థానిక చౌరస్తాలో భువనగిరి మాజీ శాసనసభ్యులు ఫైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్ధ సేవకులు పేదల పెన్నిధి ఫైళ్ళ శేఖర్ రెడ్డి అని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా తప్పకుండా గెలుపొంది ప్రజాసేవ కార్యక్రమాలలో పాలుపంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి, పడమటి మమత నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, పబ్బు స్వామి, పట్టణ అధ్యక్షుడు ఎండి అప్రోచ్, నరేందర్ రెడ్డి, బోడిగే లింగస్వామి, నవీన్, పెంటయ్య మండల మరియు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీను సత్కరించిన బి.ఆర్.ఎస్ నాయకులు



ఆలేరు ఆగస్టు 10 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీను బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ శనివారం నాడు శాలువాతో సత్కరించారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకుడు కర్రె అశోక్,బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ యువత నాయకులు పల్లె మహేష్,ఎలుగల వంశీ, ఎండి గోరెమియ,జంగిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## 13 న హైదరాబాద్ లో జరిగే మాదిగల విజయోత్సవ ర్యాలీ ని విజయవంతం చేయాలి



13ఎం ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపక వెంకన్న మాదిగ, ఇంజన్ మహేష్ మాదిగ లి

యాదగిరిగుట్ట, ఆగస్టు10( నిజంచెపుతాం) ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తు ఈ నెల 13 న హైదరాబాద్ లో మాదిగ ల విజయోత్సవ ర్యాలీ ని విజయవంతం చెయ్యాలని శనివారం మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ ఎం ఈ ఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎం ఈ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఇంజ మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిధిగా ఎం ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపక వెంకన్న మాదిగ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. డా. బీఆర్ అంబేద్కర్ ఎస్సీలలో ఉన్న అన్ని కులాలలకు రిజర్వేషన్లు అందాలని ఆశించాడు. కానీ గత డెబ్బై ఏళ్లుగా ఆ రిజర్వేషన్లు కొంత మందికే పరిమితం అయ్యాయని అన్నారు. అందువల్ల ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు లభించి అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని అన్నారు. కనుక ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎవ్వరు వ్యతిరేకించవద్దని అన్నారు. భారత రాజ్యాంగం సామజిక న్యాయాన్ని కోరుతుందని, సుప్రీం కోర్టు తీర్పు కూడా సామజిక న్యాయానికి అద్దం పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షులు బొడ్డు కృష్టయ్య, జిల్లా కార్యదర్శి బండారు శివశంకర్, పట్టణ అధ్యక్షుడు కోళ్ల జహంగీర్, ముక్క శ్రీనివాస్ మాదిగ,సగ్గు బాబూరావు మాదిగ,దాసరి గోవర్ధన్ మాదిగ,పెద్దోళ్ల సమ్మయ్య, యాకుబ్ స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి లో కారు అతివేగం 20 గొర్రెలు మృతి



వేములపల్లి మండలం ఆగస్టు 10 (నిజం చెప్తాం)

వేములపల్లి మండలంలో అద్దంకి రహదారిపై సాగర్ కాలువ కెనాల్ దగ్గర అతివేగంతో కారు 20 గొర్రెలను తొక్కించుకుంటూ 20 గొర్రెలు మృతి చెందాయి నాలుగు గొర్రెలకు గాయాలు గొర్రెలు రోడ్డు దాటుతుండడంతో కారు అతివేగంతో గొర్రెల పైకి ఎక్కించడం జరిగింది వెంటనే వేములపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు కార్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు గొర్రెల కాపరిని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

## లింగోజిగూడెం గ్రామంలో నీటి ఎద్దడిని పరిష్కరించాలి



చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో నీటి ఎద్దడి కారణంగా బోర్లు ఎండిపోయి సుమారు 200 ఎకరాలలో నార్లు ఎండి పోతున్నాయని, పిల్లాయిపల్లి కాలువ ద్వారా నీటిని తరలించి నారు మళ్లను కాపాడాలని హైదరాబాదులోని తన నివాసంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లింగోజిగూడెం గ్రామస్తులు శనివారం విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఫోన్ చేసి నీటి ఎద్దడిని నివారించడానికి రేపు ఉదయం లింగోజిగూడెం గ్రామానికి వెళ్లి చేపట్టాల్సిన పైప్ లైన్ పనులను పరిశీలించి, ఎస్టిమేషన్ వేయించి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాబోయే రోజుల్లో నీటి ఎద్దడి రాకుండా గోదావరి నీళ్ల ద్వారా శాశ్వత పరిష్కారం అయ్యేలా పనులు చేపట్టే కార్యక్రమం తీసుకుంటున్నామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళాకారు సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న ఎలుగల గల కుమారస్వామి



ఆలేరు ఆగస్టు 10 (నిజం చెపుతాం)

ఎస్ఎల్పి సంస్థ రాష్ట్ర స్థాయిలో అందించే కళాకార్ సేవా రత్న పురస్కారానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి ఎంపికవగా హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,ప్రజా యుద్ధనౌక కవి,రచయిత,గాయకుడు, ఏపూరి సోమన్న,ఎస్ ఎల్ వి, సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్,హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ గా సామాజిక సేవ పురస్కారాన్ని షీల్డ్ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈ అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న,ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ పంజాల వెంకట్ గౌడ్,తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య,ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరై అభినందించారు.

## 13న ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలుకుదాం



ఎమ్మార్పీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి- బోయ లింగస్వామి మాదిగ

చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం):

30 సంవత్సరాల దండోరా ఉద్యమం,ఎస్సి రిజర్వేషన్ల పోరాటం సుప్రీంకోర్టు ద్వారా విజయం సాధించిన సందర్భంగా. గత

30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమన్ని చెక్కుచెదరకుండా ఏలాంటి పదవులకు, బెదిరింపులకు లొంగకుండా శాంతియుత పద్ధతిలో ఉద్యమం నడిపి మాదిగ జాతిలో వెలుగు నింపిన నాయకుడు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయాన్ని సాదించిన మాదిగల మహాత్ముడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 13 వ తేదీన హైదరాబాద్ గడ్డపై అడుగు పెడుతున్న సందర్భంగా వారికి స్వాగతం పలకడానికి భారతదేశంలో ఉన్న యావత్ మాదిగ జాతి మొత్తం ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో అందరూ హైదరాబాద్ పట్టణానికి తరలి రావాలని ఎమ్మార్పీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పిలుపునిచ్చారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన లక్కారం గ్రామస్తులు

చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 14న గ్రామంలో శ్రీ మహంకాలమ్మ,శ్రీ ముత్యాలమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ మండపంలో శివలింగం,నంది, నాగదేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించిన లక్కారం గ్రామ పెద్దలు నాయకులు,8 వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి భీమయ్య, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నందగిరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి కుడుముల బసవ రెడ్డి,ఉపాధ్యక్షులు కానుగు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## భరించలేకపోతున్నాం బయో డీజిల్ నుండి వచ్చే కంపు వాసన,బూడిద



పర్యావరణ పరిరక్షణ అధ్యక్షులు ఉప్పల అంజయ్య

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 10 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం భరించలేకపోతున్నాము బయో డీజిల్ నుండి వచ్చే కంపు వాసన బూడిదను పర్యావరణ పరిరక్షణ అధ్యక్షులు ఉప్పల అంజయ్య. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారాయణపురంలో ఏర్పాటుచేసిన బయో డీజిల్ కంపెనీ మొదటిగా కానుగు,గింజల నుండి సహజ సిద్ధంగా డీజిల్ తీస్తామని చెప్పి ప్రస్తుతం వేరే విష పదార్థాలతో డీజిల్ తీస్తున్నారు. దీనివల్ల కంపెనీ నుండి విపరీతమైన భరించలేని విషపూరిత కంపు వాసన చుట్టుపక్క ప్రాంతాలకు వస్తుందని ఆ కంపెనీ నుండి వచ్చే బూడిద పరిసరాలను అపరిశుభ్రంగా మార్చేస్తుందని తెలియజేశారు. కంపెనీ వాసన వల్ల వృద్ధులు,చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యానికి సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కంపెనీ యాజమాన్యం కంపెనీ నుండి దుర్వాసన,బూడిద రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## గీత వృత్తిదారులకు వృత్తి శిక్షణ ఇవ్వాలని డిమాండ్

### బొమ్మగాని ప్రభాకర్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 10(నిజం చెపుతాం)**



అఖిలభారత గీత పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సభ్యుల మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా బొమ్మగాని ప్రభాకర్ గీతా పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ... భారతదేశంలో ప్రాచీన కాలం నుండి గీత వృత్తి ప్రసిద్ధి చెందిన వృత్తి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం దున్నేవానికి భూమితో పాటు వేసేవారికి చెట్టు నినాదం ఇచ్చినాడు గీత వృత్తిదారుల కొరకు వన పెంపకం కొరకు బంజరు భూములు ఇవ్వాలని ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు 10 లక్షల వరకు పెంచాలని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని గీతా కార్మికులకు పెన్షన్ రెండు వేల నుండి ఐదు వేలకు పెంచాలని చెట్టు పైనుండి పడి గాయాల పాలైతే మెడికల్ బోర్డు సర్టిఫికెట్ కావాలనడం వనవృద్ధుతం వృత్తిలో ఉన్నవారికి హక్కులు లేకపోవడం కల్లుగీతావృత్తిని పరిశ్రమంగా గుర్తింపజేయడం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు ఈ సమావేశంలో గీత పనివారాల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ బొమ్మగాని నాగభూషణం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ పందుల యాదగిరి ఎర్ర రమేష్ బత్తిని నరేష్ బాలగాని సత్యనారాయణ పులుకారం రమేష్ గాదగాని మాణిక్యం కొండూరు మల్లేష్ తండా యాదయ్య పులికారరం మల్లేష్ గాజుల ఎల్లయ్య పుట్ట రమేష్ వెంకటయ్య చింతల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాయ్స్ గురుకుల పాఠశాలలో సమస్యలు తక్షణ పరిష్కారం -బీసీ ఎస్సీ విద్యార్థి సంఘాలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 10(నిజం చెపుతాం).

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బిసి బాయ్స్ గురుకులంలో పలు సమస్యలు మా దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులను కూర్చోబెట్టి వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి, తాళ్లపల్లి సురేష్, బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పగిడి జీడయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు మురళి యాదవ్ పాల్గొన్నారు.

## జస్టిస్ పుంజాల శివశంకర్ గారి 95వ జయంతి వేడుకలు



10 ఆగస్టు నకిరేకల్ ( నిజం చెప్తాం)%దీజ% ల ఆత్మ గౌరవ ప్రతీక కేంద్ర న్యాయశాఖ మంత్రి జస్టిస్ పుంజాల శివశంకర్ గారి 95వ జయంతి ఉత్సవం నకిరేకల్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో నిర్వహించే నైనది మున్నూరు కాపు జిల్లా గౌరవాధ్యక్షులు సకినాలు రవి జిల్లా మున్నూరు కాపు ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి లగిశెట్టి సత్యనారాయణ పోతుల వెంకటనారాయణ పోతుల రాజేష్ పులిపాటి శ్రీను గంధం యాదగిరి పోతుల రవీందర్ పూల సైదులు  చెంచల విజయ్ పోతుల సాయిదీప్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ - 2024 బంగారు పథకాలు సాధించిన న్యూ విజన్ విద్యార్థులు



10 ఆగస్ట్ నకిరేకల్( నిజం చెప్తాం )

నకిరేకల్ పట్టణంలో జరిగిన 38వ నేషనల్ షాతో ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ -2024లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు ఛాంపియన్షిప్ సాధించారని న్యూ విజన్ పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ తెలియజేశారు 6 వ తరగతికి చెందిన %ు% పూర్ణచందర్ %+% వికాస్%ు% వరుణ్ సందేశ్ %వీ% సాయి సహస్ర %ూ% దీప్తి మరియు సహస్రలు గోల్డ్ మెడల్ సాధించారని తెలియజేశారు 7వ తరగతి విభాగంలో %ూ% స్నిగ్ధ %దీ% తేజశ్రీ %జు% చంద్రశ్రీ నందన్ %+% దీక్షిత మరియు %ూ% అర్చనలు టీం విభాగంలో ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు 8వ తరగతికి చెందిన %ూ% సూర్య తేజ  %ూ% గౌతమ్  %ూ% రాజ్ కుమార్ 9వ తరగతికి చెందిన %జు% రామ్ చరణ్ లు కుంపు విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు పాఠశాల విద్యార్థులు %××ు%ఫౌండేషన్ తో పాటు  కో - కరి కూలర్ శిక్షణ విభాగం లో కూడా అద్భుత ప్రతిభను కనుగొచ్చుతున్నారని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు మెడల్స్ సాధించిన విద్యార్థులను మరియు కరాటే మాస్టర్ లను పాఠశాల ప్రిన్సిపల్ %దీ% అశోక్ కుమార్ అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు10(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రానికి చెందిన  పబ్బు గంగాధర్,వరలక్ష్మి దంపతుల కుమారుడు ప్రణయ్,శాలిని వివాహం హైదరాబాదులోని తోట పెంట రెడ్డి గార్డెన్,లో జరిపించారు.ఈ వివాహానికి నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాసమల్ల బాలకృష్ణ,రాసమల్ల ఆంజనేయులు,గంగపుత్రసంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట లో రైతు కారె నవీన్ ఆత్మహత్యాయత్నం

### పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే యత్నం

### పోలీసుల రంగ ప్రవేశంతో తప్పిన ప్రమాదం



రాజపేట, ఆగస్టు 10 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రానికి చెందిన రైతు కారే నవీన్ శనివారం నడిరోడ్డుపై నిలబడి పెట్రోల్ పోసుకొని, బస్సు ముందుకెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి హల్ చల్ చేశాడు. మండల కేంద్రమైన రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా రోడ్డుపైన బైఠాయించిన కారె నవీన్ ఒంటిపై అకస్మాత్తుగా పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టతో నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు.  ఆ సమయంలో సమీపంలో ఉన్న బిర్రు శ్యామ్ తో పాటు మరికొందరు అగ్గిపెట్టెను లాక్కొని  కారే నవీన్ ఒంటిపై నీటిని గుమ్మరించారు. తన పట్టా భూమిలో కొంత భాగం స్మశాన వాటిక గా మార్చారని తనకు న్యాయం జరగడంలేదని ఈ సందర్భంగా నవీన్ తనఆక్రోశాన్ని వెల్ల గక్కాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై  నాగుల ఉపేందర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని కారే నవీన్ కు నచ్చ చెప్పారు. అదే సమయంలో వచ్చిన ఆర్టీసీ బస్సు ముందు బైఠాయించి చనిపోతానని నవీన్ హెచ్చరించాడు. సుమారు అరగంట పాటు పోలీసులు అక్కడికి చేరుకున్న ప్రజలు నచ్చజెప్పి అదుపులోకి తీసుకున్నారు. తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ నవీన్ హెచ్చరించాడు. ఈ విషయంపై పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన న్యాయం జరగలేదని రైతు నవీన్ అన్నారు. గ్రామ పెద్దలు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ హరిజన మాట్లాడుతూ తాతల కాలం నాటి నుండి అదే స్థలం స్మశాన వాటికగా వాడుతున్నామని, ఇటీవల కాలంలో గ్రామ పెద్దలు ఏడు గుంటల స్థలాన్ని స్మశాన వాటికకు తీర్మానం చేశారని అట్టి ఒప్పంద పత్రంలో మధ్యకాలంలో కొనుగోలు చేసిన రైతు కారె నవీన్ కుటుంబ సభ్యుల సంతకాలు కూడా ఉన్నాయని స్మశాన వాటిక హక్కు దారులైన హరిజనులు  తెలిపారు.

## బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు



రాజాపేట ఆగస్టు 10 (నిజంచెపుతాం)  రాజపేట మండలం బీఆర్ఎస్ యువజన విభాగం  అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ , మండల సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకుల జస్వంత్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ ఇతర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు కటకం వెంకటేష్ కు కూడా వీరందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన ఎరుకల వెంకటేష్ గౌడ్.



తుర్కపల్లి, ఆగష్టు 10(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందినటువంటి సూరబోయిన కిష్టయ్య గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని శనివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాజె యాదగిరి,దత్తాయపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,యువజన కాంగ్రెస్ గ్రామ శాక అధ్యక్షుడు ధ్యానబోయిన నవీన్, గ్రామ శాక బూత్ అధ్యక్షుడు గాజే మల్లేశం,నాయకులు,గ్రామస్థులు,ధ్యాన బోయిన వెంకటేష్,ధ్యాన బోయిన రమేష్,ధ్యానబోయిన యాకూబ్,ధ్యాన బోయిన నర్సింలు,ధ్యాన బోయిన మల్లేశం,ధ్యాన బోయిన ప్రవీణ్,ఆరే బిక్షపతి,ఎండీ ఆజి,సూరబోయిన మల్లయ్య,సూరబోయిన యాదగిరి,పిట్టల జయరాములు,పిట్టల ఉప్పలయ్య,గాజె యాదగిరి,గువ్వ ఆంజ నేయులు మరియు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర



చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం):

78 వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరుగింది.అందులో భాగంగా శనివారం మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ మునిసిపల్ లింగోజిగూడెంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పుష్పార్చన చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్,మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్,దాసోజు భిక్షమాచారి,ఉడుగు వెంకటేశం గౌడ్,కాసుల వెంకటేశం,కట్ట కృష్ణ, మిరియాల రవి,కడారి ఐలయ్య,కొండాపురం దుర్గయ్య,పర్ని అంజిరెడ్డి, బాతరాజు ప్రవీణ్,బాతరాజు లింగస్వామి,ఎర్రగోని శ్రీను,బాతరాజు గణేష్,బాతరాజు శివశంకర్,పర్లే మహేశ్వర్ రెడ్డి,ఎర్ర నరసింహ,బోసి కృష్ణ,ఎర్రగోని సత్యనారాయణ, పోలేపల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలి



పద్మశాలి నాయకులు వనం మహేంద్ర నాథ్

చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన చేనేత కార్మికులను ఆదుకోవాలని పద్మశాలి నాయకులు వనం మహేంద్ర నాథ్ శనివారం  మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు చీరల స్థానంలో డూప్లికేట్ ప్రింటింగ్ చీరల తయారీ ఆగడం లేదని,గతంలో ఈ డూప్లికేట్ ప్రింటింగ్ చీరల తయారీ ఆపాలని పద్మశాలి చేనేత కార్మికులు ప్రభుత్వాలకు నిరసనల ద్వారా తెలియజేసినా కూడా ప్రింటింగ్ మాత్రం ఆగడం లేదన్నారు.స్వచ్ఛమైన పట్టు చీరలకు విలువ లేకుండా పోవడమే కాకుండా దీనికి తోడు ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు స్పష్టమైన హామీ కూడా రాలేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డూప్లికేట్ పట్టుచీరలు తయారీని అడ్డుకోవాలని అదేవిధంగా  త్వరగా చేనేత కార్మికులను ఆదుకునేటువంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## యాదాద్రిశుడీ సేవలో సీఎం సోదరుడు కృష్ణారెడ్డి



యాదగిరిగుట్ట, ఆగస్టు10(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.అర్చకులు,ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన వేసులుబాటు కల్పించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH  Printed at  CHAITHANYA  PUBLICATIONS,  H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and  Published at  H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana.  Editor: KAMELLA KANTHAIAH.   RNI. No:TELTEL/2022/83478.   Cell:9848581888.    Email Id: varshaspurthi@gmail.com.

## కసాపురం ఆలయానికి భారీ గా భక్తులు




నిజాం చౌప్పు అనంతపురం టూఎన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగస్ట్ 10

శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా గుంతకల్ మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు పోటేత్తారు.ఆలయంలో వేకువజామున స్వామి వారి మూలమూర్తికి సుగంధ ద్రవ్యాలు,పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పువ్వులు,వెండి,బంగారం ఆభరణాలతో స్వామిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు

## కార్పొరేటర్జనబలం బాబా రోగులకి పాలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ



నిజాం చౌప్పుఅనంతపురం టూఎన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగస్ట్ 10

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన సందర్భంగా పాతూరు లోని 12వ డివిజన్ కార్పొరేటర్ జనబలం బాబా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు మానవసేవే మాధవసేవ అని నినాదాలతో దగ్గుపాటి ప్రసాద్ ఎప్పుడు సేవా కార్యక్రమాల్లో ఉంటారని ఆయనని ఈరోజు స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కార్పొరేటర్ జనబలం బాబా చొప్పారు

## పాఠశాల అభివృద్ధి కమిటీ నూతన చైర్మన్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురం ఆగష్టు 10, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం గెడ్డలుప్పి గ్రామ పరిధిలో గల ప్రాథమికోన్నత పాఠశాల లో జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన వాలంటీర్ కప్ప బాలకృష్ణ విజయం సాధించిన శుభ సందర్భంగా శనివారం నాడు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కార్యకర్తలు అంతా కలిసి మాజీ ఎమ్మెల్యే జోగారావు ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. స్కూల్ కమిటీ నూతన చైర్మన్ ను అభినందించారు. అందరూ కలిసికట్టుగా నడుచుకొని గ్రామని అభివృద్ధి పదం వైపు నడవాలని తానెప్పుడూ మీకు అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లు తిరుపతి నాయుడు, ఎంపీటీసీ పాటూరి సత్యన్నారాయణ, వైస్ సర్పంచ్ చొంగల కిరణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కలిగి తవుడు, కార్యకర్తలు జి తాతబాబు, పి మురళీ తదితరులు పాల్గొన్నారు.సత్య సాయి జిల్లా హిందూపురంలో అన్నదాన కార్యక్రమం

## సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి హిందూపురం వారి ఆధ్వర్యంలో 28వ రోజు నిత్య అన్నసంతర్పణ చేయడం జరిగింది.



ఈరోజు 450 మంది కి అన్నసంతర్పణ చేయడం జరిగింది. ఈరోజు సేవాకర్తలు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు గారి పేరు మీద వారి మనవడు కల్లూరు ప్రభు స్వామి అన్న సందర్భంగా చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి గౌరవనీయులు బాలాజీ మనోహర్ అన్న గారు గొల్లన్న చంద్ర బద్రి రజిని వెంకటేష్ సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రెసిడెంట్ డాక్టర్ రవి శంకర్ మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోడరన్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఆగష్టు 10.. నిజం చెపుతాం న్యూస్

మోడరన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం విజయ్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అధితిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... యువత స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని స్పష్టం చేసారు.విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కలుగజేసే ఆశయంతో మోడరన్ విద్యాసంస్థలను నిర్వహిస్తున్న జి. వి. రావు ఆదర్శప్రాయుడని అభినందించారు. అలాగే రామచంద్రపురం మునిసిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు మరో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మెరిట్ విద్యార్థులకు కమిషనర్ ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ... గురువు సాక్షాత్తు పర బ్రహ్మ స్వరూపం అని, అలాగే తల్లిదండ్రులు దైవ సమానులు అని విద్యార్థులకు హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి ర్యాంకర్స్ గా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్

జి. వి. రావు కృషి అభినందనీయం అని పేర్కొన్నారు.అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ... విద్యార్థులకు ఉన్నతమైన అత్యుత్తమ ప్రమాణాలతో అందజేయడానికి మోడరన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కమీషనర్ శ్రీనివాసులకు మోడరన్ ఫౌండేషన్ తరపున ప్రజాహిత పురస్కారం అందజేసారు.ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న క్రియేటివ్ స్కిల్స్ పెంపొందించుటకు ఈ కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండ నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి ఫ్రెషర్స్ డే వేడుకలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, మోడరన్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్.శ్రీనివాస్, మోడరన్ కాలేజీ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూపురం విద్యుత్ డివిజనల్ పరిధిలో జరిగిన అవినీతి అక్రమాలు తక్షణం విచారణ జరిపి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీల ఐక్యవేదిక డిమాండ్



10 ఆగస్టు 20 24 వ తేదీన సత్యసాయి జిల్లా, హిందూపురం పట్టణం నందు రాజకీయ పార్టీల ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్యామ్ కిరణ్ బీఎస్పీ పార్టీ శ్రీరాములు ఆర్ఎస్పీ పార్టీ ఏ శ్రీనివాసులు ఎంఐఎం పార్టీ మున్నా ఏపీ ఆర్ ఎస్ పి పార్టీ నౌషాద్ దళిత సమైక్య నాయకులు నారాయణ ఎస్ హరి తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది హిందూపురం డివిజన్ స్థాయి పరిధిలో హిందూపూర్ అర్బన్ హిందూపురం రూరల్ మడకశిర పెనుగొండ అన్ని ప్రాంతంలోనూ డివిజనల్ ఇంజనీర్ భూపతి యాదవ్ గారు కలిసి డివిజన్ స్థాయిలో అనేక అక్రమాలు చేసి అధిక డబ్బుని ప్రజల చేత వసూలు చేసి ఆ డబ్బు ద్వారా అక్రమంగా భూములు ఇల్లు సంపాదించుకోవడం జరిగింది వీరి యొక్క అక్రమ ఆగడాలను ఏ అధికారి కూడా అడ్డకట్ట వేయలేకపోతున్నారు. వీరిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు వీరికి సహకరించని అధికారులపై వేధిస్తూ వారిని అనేక రూపాలలో వేధింపులు వేధిస్తున్నారు ప్రమోషన్లకు ట్రాన్స్ఫర్లకు అక్రమంగా వసూలు చేస్తున్నారు అయినా పై అధికారులు వీరిపైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదు అందు వలన వీరు అక్రమాలు మరింత తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి ఇప్పటికైనా విద్యుత్ శాఖ పై అధికారులు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే రాజకీయ పార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 12 ఆగస్టు 20 24వ తేదీ సోమవారంనుండి ప్రత్యక్ష కార్యక్రమాల నిర్వహించాలని ఈ సమావేశం శ్రీకారం చుట్టిందని తెలియజేస్తున్నాం తక్షణం పై అధికారులు కలుగ చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

## అనంత అర్బన్ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకల సందర్బంగా రక్తదాన శిబిరం



నిజాం చౌప్పు అనంతపురం టూఎన్ రిపోర్టర్ నాగేంద్ర ఆగస్ట్ 10

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగాటీడీపీ నాయకులు రాయల్ మధు మరియు మాజీ ఆర్టీసీ గౌరవ్అధ్యక్షులు మున్నానగర్ రమేష్ అద్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది .నగరంలోని శ్రీనగర్ కాలనీ లో టీడీపీ అర్బన్ కార్యాలయం దెగ్గర రక్తదాన శిబిరంన్ని ఏర్పటు చేసారు. దాదాపు 500 మందీ టీడీపీ అభిమానులు మరియు కార్యకర్తలు రక్తదానం చేసారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారు సర్టిఫికెట్లు రక్తదాతలు కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రదానం చేసారు.

## వాయిదా పడిన ఆరు ఎస్ఎంసి లకు ఆగస్ట్ 17 న ఎన్నికలు



పార్వతీపురం ఆగష్టు 10,(నిజం చెపుతాం ప్రతినిధి) : బలిజిపేట మండలంలో

వాయిదా పడిన ఆరు పాఠశాలల్లో

ఎస్ ఎం సీ లకు ఆగస్ట్ 17న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని బలిజిపేట మండల విద్యా శాఖాధికారి 1 సామల సింహాచలం శని వారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆగస్ట్ 8 న నిర్వహించబడినమొదటి ఎస్ఎంసి షెడ్యూల్ లో సభ్యుల కోరం లేకపోవడం వలన ఆరు ఎస్ఎంసీ ఎన్నికలు వాయిదా పడ్డా యన్నారు. వీటికి ఈ నెల 17న ఎన్నికలు నిర్వహించాలని ఎస్పీడి ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పదో తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని,12 వ తేదీ వరకు ఓటరు జాబితా లపై అభ్యంతరాలు స్వీకరిస్తారని, 17 న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు హెచ్ఎం లకు ఆదేశాలు ఇచ్చామన్నారు.1. జెడ్పీ హెచ్ ఎస్, నారన్నాయుడు వలస 2. ఎంపీపీఎస్ నారన్నాయుడు వలస గంగాడ( డీపీఈపీ)4. జడ్పీహెచ్ఎస్ చిలకలపల్లి 5. అజ్జాడ (రెగ్యులర్ )

6. పి చాకరాపల్లి తదితర పాఠశాలల్లో ఎన్నికలు సజవుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవో తెలిపారు.

## ఎమ్మెల్యే పితాని ని పరామర్శించిన వైస్ ఎంపీపీ.


ఇందుకూరి.పోడూరు ఆగస్టు 10,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం పెనుగొండ లో ఎస్. వి. కే. పి. కళాశాల చైర్మన్, ప్రముఖ అంతర్జాతీయ లేస్ వ్యాపారి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోదరుడు పితాని సూర్యనారాయణ ఇటీ వలె మృతి చెందారు. ఈ సందర్భంగా పోడూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు ఆయన సోదరులైన మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణని కొమ్ము చిక్కాలలోని అయన స్వగ్రామంలో శనివారం ఆయనను పరామర్శించి సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరారు.

## లైట్లు వెలుగుతాలేవు. అధికారులు పట్టించుకుంటలే



పార్వతీపురం ఆగష్టు 10, (నిజం చెపుతాం ప్రతినిధి) : పేరు కే పార్వతీపురం మన్యం జిల్లా. ప్రధాన రహదారి పై ఉన్న లైట్ లు వెలిగితే ఆగవు, ఆగితే వెలగవు. ఇదే ప్రధాన రహదారిలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. చూసినా, తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటారు. విషయాన్ని కొస్తే పార్వతీపురం నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధి ప్రధాన రహదారి బెల్గాం అగ్రహారం వీది జంక్షన్ నుంచి వెంకంపేట జంక్షన్ వరకు రోడ్డుకి ఇరువైపులా లైట్లు వెలగక పోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. అలాగే కాలి నడక వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. ఇదే రోడ్లో గతంలో పెద్ద పెద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఇప్పటికైనా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మరియు మున్సిపల్ అధికారులు స్పందించి పాడైపోయిన వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, లేదంటే వాటి స్థానంలో కొత్త లైట్లు ఐన వేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఇకనైనా ప్రమాదాలు జరగకముందే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదే సమస్య పార్వతీపురం మున్సిపల్ ఆఫీస్ కి అతి దగ్గరలో ఉన్న శ్రీకాంత్ హొటల్ నుంచి దీప్తింగ్ లాడ్జి వరకు లైట్లు వెలగక చీకట్లో నడక దారిన వెళ్ళిన మహిళలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ పరిధిలో లైట్లు వెలగని ప్రాంతాల్లో వెంటనే మరమ్మత్తులు చేపట్టి కొత్త లైట్లు వెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పొలసానిపల్లి పంచాయతీకి సొంత భవనం సమకూరేనా..?



ఏలూరు ఆగస్టు 10 (నిజం పత్రిక ప్రతినిధి) : ప్రజల చెంతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు వేగంగా, పారదర్శకంగా అందించేందుకు సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు గత ప్రభుత్వం లో గొప్పలు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో వాటిని పూర్తి చేసి ప్రాధాన్యత భవనాలను అందుబాటులోకి రావడంలో విఫలమైందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. జిల్లాలోని వార్డు సచివాలయాలు, అంగన్వాడీ భవనాలు ఇప్పటికీ పరాయి పంచనే కొనసాగుతున్నాయి. దీంతో అద్దెల రూపేణా ప్రభుత్వంపై భాగం పడుతోంది. మరోవైపు సచివాలయ సిబ్బంది సేవలు అందక, సిబ్బంది ఒకే చోట అందుబాటులో లేక వారి కోసం గ్రామ ప్రజలు వెతుకులాడుతున్నారు. కనీసం సచివాలయ కార్యాలయానికి బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు కార్యాలయం ఎక్కడ అని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. వసతి సౌకర్యం లేక పోలసానిపల్లి గ్రామంలో ప్రాధాన్యత భవనాల పరిస్థితి విచిత్రంగా మారింది వైకాపా ఐదేళ్ల పాలనలో ప్రాధాన్య భవనాలు నిర్మాణాలకు నోచుకోలేదు. దీంతో సిబ్బంది తలోచోట విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు 500 సేవలు ఒకేచోట అందించేందుకు వీలుగా సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తెచ్చినట్లు గొప్పలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి గ్రామంలో సచివాలయ భవన నిర్మాణం, రైతు సేవా కేంద్రం, బెల్లం సెంటర్ నిర్మాణాలు పడకే శాయి. దీంతో సేవల అందుబాటులో లేకుండా పోయాయని రైతులు, రోగులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. సచివాలయ బాగు నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన దాన్ని నిర్మాణానికి వైకాపా నేతలు ఇటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలనుండి విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ప్రస్తుతం ఇరుకుగా ఉన్న పాత పంచాయతీ భవనం గదిలోనే పాలకవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అక్కడ కార్యదర్శి తో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. పాట పంచాయితీ భవనంలో వసతి లేకపోవడంతో ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, వెటర్నరీ, హార్టికల్చర్ అసిస్టెంట్ సచివాలయం వెనుక ఉన్న శివాలయం ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాల్ లో విధులు నిర్వహిస్తున్నారు. రైతు సేవ కేంద్రం గుత్తేదారు మరణించడంతో నిర్మాణపు పనులు మధ్యలోనే ఆగిపోయాయి. రైతు సేవా కేంద్రం నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని రైతులు విమర్శిస్తున్నారు. వెల్ల సెంటర్ నిర్మాణం కోర్టు వివాదాలతో నిలిచిపోయింది ప్రజలకు వైద్య సేవలు అందడం గగనంగా మారింది. ఫోటో మీ ప్రభుత్వం హయాంలో గ్రామంలో వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన భవన నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ వ్య. కా. సంక్షేమాన్ని విస్మరించింది.



**వ్య. కా.కాంగ్రెస్ ఇస్తామన్న ఏడాదికి 12,000 వెంటనే ఇవ్వాలి.**

**పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలిరేట్లను సవరించాలి.**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్**

హుజూర్ నగర్ ఆగస్టు 10 (నిజం చెపుతాం)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని అమరవీల స్మారక భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల 2024-2025 బడ్జెట్- ఉపాధి- సంక్షేమం- కనీస వేతనాలు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీకి కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం తగదన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి కేవలం 36 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్పదేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు.ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తేఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారంరైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతంలో70% గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ఈ సంవత్సరం కూడా86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్లరూపాయలుకేటాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకు 96 00కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించిన ప్రభుత్వం స్వల్పంగా 9652 కోట్లరూపాయలుకేటాయించిందన్నారు.విద్య,వైద్యానికి నిధుల కేటాయింపుల విషయంలోనిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కిందగత సంవత్సరం 54 వేలకోట్లు కేటాయించారని, ఖర్చు మాత్రం 32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

శాసనసభలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-2025 బడ్జెట్ లో కేటాయింపులు ఘనంగా ఉన్నాయని, కేటాయించిన బడ్జెట్ ను చిత్తశుద్ధితో ప్రభుత్వం ఖర్చు చేయాలని అన్నారు.2,91,159 కోట్లతో రూపొందించిన బడ్జెట్ లో ప్రజా పంపిణీ, ఇండ్ల నిర్మాణానికి, విద్య, వైద్యానికిబడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. బడ్జెట్ లో వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారని, దానిని ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టంగా పేర్కొనలేదన్నారు. కోట్లాదిమందికి ఉపాధికలిగించే ఉపాధి హామీ కి బడ్జెట్ లో నిధులు పెంచలేదన్నారు. బడ్జెట్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల, ఇతర సామాజిక పింఛన్ పెంపు ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బడ్జెట్ లో మహాలక్ష్మి పథకానికి కేటాయింపులు లేకపోవడం మహిళలని మోసం చేయడమేనని ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసన పోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు ) జిల్లా ప్రధాన కార్యదర్శిధూళిపాళ్ల ధనుంజయ నాయుడు,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుపల్లె వెంకట్ రెడ్డి,సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వట్టే పు సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బి కే యం యు) జిల్లా నాయకులుజడ వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, జిఎంపిఎస్ జిల్లా నాయకులుపాశం వెంకట్ నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగుండు సైదయ్య, హమాలి సంఘం నాయకులు కాలింగి నరసింహారావు, రైస్ మిల్ డ్రైవర్ల సంఘంనాయకులు సిహెచ్ మల్లయ్య,రిక్షా యూనియన్ నాయకులుఎం రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు శశికళ తదితరు పాల్గొన్నారు.

## ఆగస్టు 12న బీసీ డిమాండ్స్ డే జయప్రదం చేయండి



బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

హుజూర్నగర్ ఆగస్టు 10 ( నిజం చెబుతాం)

ఈనెల 12వ తేదీని బీసీ డిమాండ్ డే గా పాటించి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాన లింగయ్య భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దేశ జనగణనలో బీసీ కుల గణన జరపాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రెండు లక్షల రూపాయల కోట్లతో బీసీల సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు జరపాలని ౕుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో బీసీ కులగణన జరపాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ?20వేలకోట్ల బడ్జెట్ కేటాయించి బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేయాలని దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ , పాత బకాయిలు చెల్లించాలనే డిమాండ్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అధికారులకు మెమొరండాలు అందించనున్నట్లు ధనుంజయ నాయుడు తన ప్రకటనలో తెలియజేశారు.

# కోదాడ మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం.



కోదాడ, ఆగస్టు 10 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో రెండవ కుమారుడు భైరవ రుద్ర పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మానసిక వికలాంగులు ,అనాథ పిల్లలు ,వృద్ధులు లకు సేవ చేయడం ఎంతో పుణ్యం అన్నారు. మనం జరుపుకునే జన్మదిన కార్యక్రమాలు, మ్యారేజ్ డేలు ఇలాంటివి వీరి మధ్యన జరుపుకుంటే ఎంతో సంతోషంగా ఉంటుందని, వీరికి ప్రత్యక్షంగా సేవ చేసినట్టు అవుతుందని అన్నారు. అన్నదాన%శీ% మహా గొప్పదానం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం, ఎటువంటి ఆధారం లేనటువంటి వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుంది, పుణ్యకార్యం అన్నారు.వేడుకల సందర్భంగా వృధా ఖర్చుల కన్నా పేదలకు అన్నదానంతోనే ఆత్మసంతృప్తి చెందుతుందని అన్నారు.వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు చేసే దానికన్నా పేదలకు అభాగ్యులకు అన్నదానాలు , ఆర్థిక సహాయం చేయడం సంతృప్తిని కలిగిస్తుందని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ,ఎస్సై ప్రవీణ్ కుమార్ తన కుమారుడు పుట్టినరోజు మానసిక వికలాంగుల కేంద్రాల్లో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి

హుజూర్నగర్ ఆగస్టు 10 (నిజం చెపుతాం)

క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగించి పని ఒత్తిడిని తగ్గించడానికి ఎంతో దోహదపడతాయని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు న్యాయశాఖ సిబ్బందికి కోర్టు కానిస్టేబుల్ లకు నిర్వహించబోయే క్రీడా పోటీలను శనివారం బార్ అసోసియేషన్ హాల్ నందు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములను సహజమని వాటిని హుందాగా స్వీకరించాలి కానీ వ్యక్తిగత ప్రతిష్ట కొరకు కక్షలు పెంచుకోవద్దని సూచించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి ఆగస్టు 15 రోజున జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం న్యాయమూర్తుల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి గుగులోతు వెంకటేష్ నాయక్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస రావు, కుక్కడపు బాలకృష్ణ, జక్కుల నాగేశ్వరరావు, చనగాని యాదగిరి, జయరామయ్య

ఒట్టికూటి అంజయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, బుడిగ నరేష్, బానోతు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదివేలు పిఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్ జి టి లకు న్యాయం చేయాలి

## డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య



సూర్యాపేట్ ఆగస్టు 10 నిజం చెపుతాం న్యూస్

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియ ఉపాధ్యాయుల సంతోష పరిచింది. కానీ ఎస్ జి టి ఉపాధ్యాయులు తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారు. వారికి కూడా పది వేల ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేసి ఉమ్మడి ప్రాతిపదికన బి. ఈ. డి వారికి కూడా ప్రమోషన్ అవకాశం కల్పించాలి అన్నారు.పెండింగ్ డి ఏ లు మంజూరు చేయాలి అన్నారు.బదిలీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు అందరినీ రిలీవ్ చేయాలి అన్నారు.317జి ఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి అన్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఆర్ లింగయ్య ప్రధానకార్యదర్శి బి. వి రావ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం దశరథ రామారావు, పి వెంకటేశ్వర్లు కె యోగానంద్ సి. హెచ్. కవిత రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు కె వేణు జి ఆనంద్ భాస్కర్ జె.రమణ జిల్లా కార్యదర్శి టి ప్రభాకర్ బి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



హుజూర్ నగర్ ఆగస్టు 10 (నిజం చెపుతాం)

హుజూర్ నగర్ మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో వేంచేసి ఉన్న చారిత్రక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దేవదాయ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 3 విడుదల చేసిన జీవో ప్రకారం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆలయ కార్య నిర్వాణ అధికారి గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్త మండలి సభ్యులుగా ఉండే అభ్యర్థులు ఆగస్టు 23 వరకు దేవదాయ శాఖ అసిస్టెంట్ సహాయ కార్యదర్శి నల్గొండ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కట్టోజు అనిల్, సవడం చైతన్యల ఆదర్శ వివాహం






సూర్యాపేట ఆగస్టు 10 నిజం చెపుతాం న్యూస్ (ఎస్ )మండలం దాచారం గ్రామానికి చెందిన కట్టోజు అనిల్,సవడం చైతన్యల ఆదర్శ వివాహం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో %జూ× మీూ% న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి ఇరువురికి పూల దండలు మార్చి పెళ్లి చేశారు. ఈ పెళ్లికి వచ్చినటువంటి అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం %జూ× మీూ% న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అనిల్,చైతన్య లు ఒకరినొకరు అర్థం చేసుకొని, కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. మా పార్టీని ఆశ్రయించారని వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి చేస్తున్నామని తెలిపారు. అనిల్ వడ్రంగి, చైతన్య ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారే అయినా ఈ వ్యవస్థలో అనేక ధోరణులు కొనసాగుతున్న నేపథ్యంలో నిరాడబరంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఇద్దరి మనసులు కలిస్తేనే దాంపత్య జీవితం ముందుకు సాగుతుందని, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా, కష్టనష్టాలు వచ్చినా ఒకరినొకరు అర్థం చేసుకుని ముందుకు కొనసాగితే వారిద్దరి జీవితం సుఖంగా ఉంటుందని తెలియజేశారు. ఈ వ్యవస్థలో అనేక రకాల ప్రభావాలు కూడా కుటుంబాలపై ఉంటాయని వాటికి లోను కాకుండా అర్థవంతమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అమ్మాయి తన కుటుంబ సభ్యులను వదులుకొని అబ్బాయి తో జీతాన్ని పంచుకోవడానికి వస్తున్నప్పుడు అతను కూడా ఆమెను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా హింసించకుండా, అణిచివేత కు గురి చేయకుండా అర్థం చేసుకొని ఇద్దరు కలసి మెలసి జీవించాలని కోరారు. ఇలాంటి ఆదర్శ వివాహాలను అందరు ప్రోత్సహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహాయ, సహకారాలు అందించాలని, ఈ వ్యవస్థ రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో %×ఖీఖ% జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, %దీశీఎ% జిల్లా కార్యదర్శి దేసోజు మధు, %ూ% జిల్లా కోశాధికారి బండి రవి, %ూణూఖ% జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, టౌన్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, ప్రవీణ్, మందడి శ్రీధర్, శ్రవణ్, బీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల మహోత్సవం



సూర్యాపేట్ ఆగస్టు 10 నిజం చెపుతా న్యూస్ : శ్రీశ్రీశ్రీ వూర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని ప్రశాంత వా తా వ ర ణ ం లో జరుపుకోవాలి 25వ వార్డులో తొలి బోనం కాంగ్రెస్ నాయకులు కోడి శివకు ఎత్తిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా 25వ వార్డులో కోడి లక్ష్మయ్య నరసమ్మ ఇంటి నుంచి కోడి శివకు తొలి బోనం ఎత్తి అమ్మవారికి పట్టు చీర పసుపు కుంకుమ గాజులు జల బిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మాట్లాడారు వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా వెయ్యి కండ్లతో కాపాడమని అమ్మవారిని మొక్కే పండుగ బోనాల ఉత్సవం అన్నారు. రేపు ఆదివారం నిర్వహించే బోనాల మహోత్సవాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అవగాహన లేని రోడ్ల నిర్మాణంతోనే రాజప్రసాదం లోకి వర్షపు నీరు



**- ఎన్ని ఇబ్బందులు ఉన్న రాజప్రసాదన్ని కాపాడుకుంటాం**

వనపర్తి బ్యూరో 10 ఆగస్టు (నిజం న్యూస్) : వనపర్తి జిల్లాకే తల మాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా గారి బంగ్లా) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్ కి ముప్పు వాటిల్లేల ఉందని, గొప్ప చరిత్ర కలిగిన రాజా బంగ్లాను ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే శ్రీ మేఘా రెడ్డి పేర్కొన్నారు.శనివారం ఆయన రోడ్లు భవనల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు.రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.గత ప్రభుత్వ పాలకూడా లాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు.త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపుకల వచ్చేలా తీర్చిదిద్దుతామని అయన అన్నారు.పట్టణ వాసులు, జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి దంపతుల పెళ్లిరోజు వేడుకలు



వెల్గటూర్ ఆగస్టు 10(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - కాంత కుమారి దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘజామల వేసి, పుష్ప గుచ్చం అందజేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదారి రమేష్, మెరుగు మురళి,సందీప్ రెడ్డి, మెరుగు నరేష్,గెల్లు శ్రీనివాస్, గొల్ల తిరుపతి,సంతోష్, ప్రవీణ్, అజయ్, మ్యాకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్

**- అసంపూర్తిగా 10 సం,, పైగా కొనసాగుతున్న బ్రిడ్జి పనులు చెప్పట్టాలి - బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.**



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):తలకొండపలి మండల కేంద్రం నుండి మిడ్జిల్ రహదారిలో 10 సంవత్సరాలు పైగా రోడ్డు,పనులు నత్త నడకన నడవడం జరుగుతుంది. నిత్యం అనేక గ్రామాల ప్రజలు వందలాది వాహనాలు ప్రయాణం చేసే రహదారి, పలు మార్లు బైక్ లు కిందపడి గాయాలు అయ్యాయి, కార్లు రిపేర్లు ఐనా పరిస్థితులు ఉన్నాయి, ఎమ్మెల్యే గా వంశీ చంద్ రెడ్డి , జైపాల్ యాదవ్ , ఎమ్మెల్సీ గా కసిరెడ్డి నారాయణ రెడ్డి పదవిలో ఉన్నా పనులు జరగలేదు, పరిస్థితులు మారలేదు.అధికారులకు, నాయకులకు విన్నవించి, వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేదు. బీజేవైఎం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు చేపట్టడం జరిగింది. ఐనా నిమ్మకు నీరెతంట్టుగా,దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరించడం వల్ల గ్రామ ప్రజలు, ప్రయాణికులు భాధను వ్యక్తపరుస్తున్నారు.కల్వకుర్తి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సొంత మండలం తలకొండపల్లి కాబ్బటి ప్రత్యేక చోరువా తీసుకోవాలని కోరుతున్నాము,అతి త్వరలో రోడ్డు,బ్రిడ్జి పనులు చేపట్టక పోతే బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బీజేపీ నాయకులు కుమార్ గౌడ్, పద్మ గణేష్, మనోహర్, శ్రీశైలం, శంకర్,రవి యాదవ్,చందు, మల్లేష్,రంగయ్య,మధు, సుదర్శన్, రాజు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం




కల్వకుర్తి మండలం ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని పంజుగుల గ్రామ పంచాయతీకి చెందిన జక్కుల సరిత భర్త శ్రీనివాసులు (మాజీ ఉపసర్పంచ్) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ %ఽ% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం %ఽ% బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, జక్కుల బాలరాజు, రాజేష్, సాయిలు,రామస్వామి, పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర కళాభవన్ లో తెలంగాణ ఐక్య ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం, గోడపత్రిక ఆవిష్కరణ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9,( తెలంగాణ పత్రిక) హరిహర కళాభవన్ లో ఈనెల 27న జరగనున్న మళ్లీ దశ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం గోడపత్రిక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ జేసి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షత వహిస్తున్న చీమ శ్రీనివాసు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ మలిదశ ఉద్యమంలో ఉప్పల్ జేఏసీ చైర్మన్గా అవకాశం ఇచ్చిన కోదండరాం కు, నల్ల రాధాకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ మలిదశ ఉద్యమంలో ఉప్పల్ నుండి ఉద్యమంలో నాతో కలిసి పని చేసిన ఉద్యమకారులకు అభినందనలు తెలియజేస్తూ సడక్ బంద్, అసెంబ్లీ ముట్టడి, వంటావార్పు, సకల జనుల సమ్మె, కార్యక్రమాలు విజయవంతం చేశాము, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు ఉద్యమకారులను ఆదుకుంటాం ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వ సహాయం ఉంటుందని మాట ను ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు, ఉప్పల్ రింగ్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అమరవీరులకు పాదాభివందనాలు చేస్తూ ప్రతి ఉద్యమకారున్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుల కోసం ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ఐక్యంగా రాష్ట్ర ఏర్పాటులో నష్టపోయిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని ఈ సందర్భంగా నేర్దం భాస్కర్ అన్నారు, అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న హరిహర కళాభవన్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి ఉద్యమకారుడు భాగం పంచుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభగా ఉంటుందని లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం నకు దీటుగా ఉద్యమకారులు ఐక్యంగా పోరాడి వారి హక్కులను సాధించుకుంటారని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మహిళా ఉద్యమకారులు 27న జరిగే పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ముఖ ద్వారాని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు



కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్దిక్ ( నిజం చెపుతాం ):-తలకొండపల్లి మండలం పరిధిలోని దేవుని పడకల్ గేటు వద్ద కీ.శే. దోకూరి రాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు దోకురి ప్రభాకర్ రెడ్డి నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయ ముఖ ద్వారాకమాన్ (ఆర్చ్) ని కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమనికి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేద బ్రాహ్మణులు పురోహితుల తో మంత్రి జూపల్లి కృష్ణా రావు కి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, వేద పండితులు,తదితరులు పాల్గొన్నారు.

## బోనాల చెక్కుల పంపిణీ



**- ఆలయాల నిర్వాహకులకు అందచేసిన నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10,( నిజం న్యూస్) బోనాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల నిర్వాహకులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని గతంలో ఎన్నడూ కూడా బోనాలకు డబ్బులు రాని ఆలయాల వివరాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయించారు. ఉప్పల్ లో శనివారం పరమేశ్వర్ రెడ్డి ఆలయాల నిర్వాహకులకు చెక్కులను అంద చేశారు.కార్యక్రమంలో ఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మూవీ డైరెక్టర్ జానకిరామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



నిజం న్యూస్ గోపాల్ పేట్ మండల కేంద్రంలో హనుమాన్లగడ్డ కు చెందిన మూవీ డైరెక్టర్ కోమరి జానకిరామ్(44) ఆర్థిక సమస్యలతో గురై 05-08-2024 సోమవారం రోజున హైదరాబాదులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ విషయం తెలుసుకున్న గోపాల్ పేట్,రేవల్లి మండలాల ఇంచార్జ్ మందా సత్య శీల రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు నేరుగా జానకిరామ్ స్వగృహానికి వచ్చి తల్లి అనంతమ్మ ను ఓదార్చి భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యుల మనో ధైర్యం కల్పించి తన వంతు గా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతమ్మకు 20,000/- అక్షరాల ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జానకిరామ్ తమ్ముడు బాలకృష్ణ భావోద్వేగానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయిన నేటి వరకు ఆచూకీ తెలియలేదు అని కుటుంబ సభ్యులు చెప్పారు.జానకిరామ్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న,కేతేపల్లి వెంకటయ్య,కొంకలి మల్లేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,తెలుగు బాలయ్య,కొంకలి రవి,కొంకలి వెంకటేష్,బైండ్ల భాస్కర్,చిన్న, శ్రీశైలం కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారులి

## ఆర్టీసీ బస్సు బైకు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి



నిజం న్యూస్ గోపాల్పేట:గోపాల్పేట మండలం బుద్ధారం గండి దగ్గర హైదరాబాదు నుండి వస్తున్న ఆర్టీసీ బస్ నెంబర్ టీఎస్ 32%౦%5183, ఎదురుగా వస్తున్న బైకు నెంబర్ గల %ూ్రా22ఎ% 3480 మోటార్ సైకిల్ ఢీకొనడంతో బైక్ మీద ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి పేరు మార్ కొండయ్య వయసు అందాజ 36 సంవత్సరాలు గ్రామం మమ్మాయి పల్లి, మండలం బిజినపల్లి, జిల్లా నాగర్ కర్నూలు చెందిన గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గోపాల్పేట ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

## ఉప్పల్ మిని శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం




మేడ్చల్ జిల్లాప్రతినిధి, ఆగస్టు 10, ( నిజం న్యూస్ )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం డాటర్ పసుమర్తి శేషు బాబు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కళాకారులూ వినాయక కౌతం, జతిస్వరం, శృంగారలహరి, గొల్లభామ ప్రవేశం, ఝుణుత శబ్దం, కృష్ణం కలయసఖి, రామాయణ శబ్దం, శృంగారించుకొని, మండూక శబ్దం, కేదారగోరా తిల్లాన, నగుమోము మొదలైన అంశాలను మనస్విని, శ్రీవిద్య, శ్రీ లక్ష్మి, హరి పూర్ణ మానస, వేద, జ్వలిత, నిహారిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం డాక్టర్ పసుమర్తి శేషు బాబు, గాత్రం చంద్ర బాల , వయోలిన్ ఫణిబాల సహకరించారు. పసుమర్తి రాజా రాజేశ్వరి డాక్టర్ వెంకట సాంబా మూర్తి ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా యువ నాయకుడు వట్టెల రాఘవేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి తలకొండపల్లి ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ): తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామ యువ నాయకుడు వట్టెల రాఘవేందర్ యాదవ్ తన జన్మదిన సందర్భంగా గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులను షాలువాలతో సన్మానించి 3000 వేల రూపాయలు సాహయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్లు బి.నర్సింలు ఎం. ఎ. అజీజ్, ఆశ వర్కర్లు జి. కవిత, జి. సరస్వతి,గ్రామ యువకులు కల్వకోల్ శ్రీనివాస్, లకు మల్ల కుమార్, చింతకాయల జగన్, కే. నందు, వట్టెల భరత్ యాదవ్, గ్రామ పంచాయతీ కారో బార్లు పి.చంద్రకళ జి. రవి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10,( నిజం న్యూస్ )రామాంతపూర్ డివిజన్ సత్యానగర్ కాలనీ లో శనివారం ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి దత్తాత్రేయ , సాయిబాబా , ఓంకారేశ్వర ,గణపతి ,నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహొత్సవ ఆహ్వాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలలో పాల్గోన్నారు, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు , సురం శంకర్ ,జహంగీర్ ,బోసాని పవన్,మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,జాన్ ,అనంద్ ,టోనీ, అలయ కమిట్టి సభ్యులు జయలక్ష్మి ఫౌండర్ , విశ్వానాందాం ప్రెసిడెంట్ ,నరసింహ సెక్రటరి , చందు జాయింట్ సెక్రటరి , బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 10(నిజం చెపుతాం): నిజాంపేట్ మండలంలోని జంబికుంత,ధమార్చెర్ల గ్రామాల కాల్హేర్ మండలం లోని దేవునిపల్లి గ్రామాలకి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు తమ యొక్క చెక్కులను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా అందుకున్నారు అనంతరం లబ్దిదారులు శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమం లో మండల నాయకులు రాధా కృష్ణ సెట్,జంబికుంత మాజీ సర్పంచ్ సిద్ద రఘపతి రెడ్డి,రాంరెడ్డి పేట్, మాజీ ఎంపీటీసీ మన్నే కృష్ణ, మాజీ సర్పంచ్ పుట్టి భూమేష్, వడ్ల సంగమేశ్వర్, వాగ్గు జనార్దన్, బలరాం, బాభ్య నాయక్, పోగుల సంతోష్ కుమార్, నర్వ శేఖర్, పోగుల నర్సింలు దేవునిపల్లి సంగమేశ్వర్, ఎండీ హుస్సేన్, కె సాయిలు తదితరులు పాల్గొన్నారు

## 465 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం, వ్యక్తి అరెస్ట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10, (నిజం చెపుతాం):ఎండు గంజాయిని సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టివిఎస్ వాహనంపై ఎండు గంజాయిని తీసుకుని వెళ్తున్న షేక్ అబ్దుల్ సమద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి 465 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ వో దిలీప్, ఎస్సై మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన జహీరాబాద్ ఎంపీ



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 10(నిజం చెపుతాం)ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు ప్రతిపక్షం తరఫున పార్లమెంటులో తనకు మాట్లాడేందుకు సమయము కేటాయించాలని ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ స్పీకర్ ను కోరారు ఈ సందర్భంగా స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ పేర్కొన్నారు జహిరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు

# విద్యార్థులే వంట మనుషులు

## - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టెండర్

మహబూబాబాద్, ఆగస్టు 10, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో శనివారం నాడు విద్యార్థులే వంటమనుషులై వడ్డించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నిబంధనల ప్రకారం 8 మంది వర్కర్లు ఉండవలసి ఉన్నప్పటికీ ఇద్దరే ఉండడంతో విద్యార్థులే వంటలు చేసి వడ్డించుకోవలసిన దుస్థితి ఏర్పడింది. చదువుకోవాల్సినటువంటి విద్యార్థినీలే వంటలు చేసుకుని తింటుంటే అధికారులు ఏం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిప్యూటీ వార్డెన్లపై, టెండర్ నిబంధనలు అమలు చేయని ఆర్సిఓ సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు తల్లిదండ్రులు గిరిజన సంఘాలు కోరుతున్నారు. జులై నెలలో ఏటునాగారంలోని ఐటీడీఏలో టెండర్ పిఓ ఆదేశాల మేరకు ఏపీవో, ఆర్సిఓ, జిసిసి అధికారులతో పాటు ఐటీడీఏ డిడి ల సమక్షంలో నిర్వహించినప్పుడు నిబంధనల ప్రకారం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్లను స్లీపింగ్ శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థినీలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులు నిర్మొహమాటంగా చెప్పారు. కానీ అటువంటి నిబంధనలను పాటించకుండా ఎటువంటి బాండ్ పేపర్లు తీసుకోకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆర్సిఓపై కూడా చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రామగుండం పట్టణ క్రికెట్ క్రీడాకారునికి ఆర్థిక సహాయం




రామగుండం ఆగస్టు 10, నిజం న్యూస్. రామగుండం పట్టణ క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం.స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్ సీ పీ పార్టీ కేంద్ర కార్యాలయంలో.. పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో.. రామగుండం పట్టణానికి చెందిన నిరుపేద క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్ కు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, క్రికెట్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న షానవాజ్ హుస్సేన్ కు, మొదటగా శాలువాతో సత్కరించి, అనంతరం క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుండి క్రీడలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు అతి కొద్ది మంది ఉన్నారని, షానవాజ్ హుస్సేన్ కు క్రికెట్ క్రీడలో మంచి నైపుణ్యం ఉన్నదని, కానీ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి రావడం జరిగిందని, అందుకు షానవాజ్ హుస్సేన్ ఉత్తమ క్రికెట్ ఆడటానికి అవసరమైన క్రికెట్ క్రీడా సామాగ్రి కొనుగోలు చేయడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో క్రికెట్ క్రీడలో ఉన్నత శిఖరాలకు అధిరోహించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సీ పీ పార్టీ నాయకులు సంకె రాజు నేత, డాక్టర్ గూడ సాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ భాయ్, గోలివాడ ప్రసన్నకుమార్, గంగపుత్ర అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా, ఇన్చార్జ్ రామగుండం నియోజకవర్గ%శీ%,వీరంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్నాధపురం వాడబలిజ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక...



ములుగు (వాజేడు)ఆగష్టు/10 మండలంలోని జగన్నాధపురం గ్రామంలో వాడబలిజ సంఘం గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య గారు,వాజేడు మండల వాడబలిజ సంఘం అధ్యక్షులు గార నాగార్జున రావు గారి ఆధ్వర్యంలోగ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జగన్నాధపురం గ్రామ అధ్యక్షులుగా రోడ్డ అశోక్, కార్యదర్శి కుప్ప సురేష్, కోశాధికారి సుగంధపు లీలా ప్రసాద్, సలహాదారులుగా బద్ది శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ పానెం మూర్తి, అధికార ప్రతినిధిగా బొల్లె కామేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రోడ్డ డ్యాని లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ రాష్ట్ర అధ్యక్షులు డ్ర దామోదర్ గారు ,రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య గారు, రాష్ట్ర యువ నాయకులు కొప్పుల రఘుపతి, ములుగు జిల్లా ముఖ్య సలహాదారు బద్ది ఆదినారాయణ,మండల అధ్యక్షులు గార నాగార్జున్, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, వాజేడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుల్లి ఆదినారాయణ, పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు తునూరి సంటి, మండల ముఖ్య సలహాదారు గారపు కోటేశ్వరరావు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి



## - ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ , మండల ఇన్చార్జి బానోతు సింహాద్రి.

మహబూబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మండలంలోసంక్షేమ హాస్టల సమస్యలు పరిష్కరించాలని శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ హాస్టల్లను సందర్శించడం జరిగిందని జిల్లా కోకన్వీనర్ సూర్య ప్రకాష్, సింహాద్రి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా మేస్ అండ్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని వారు అన్నారు.. అనంతరం హాస్టల్ విద్యార్థులతో సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చరణ్, అరుణ్, తిలక్, పవన్ , విగ్నేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆబ్కారి మద్యం మొత్తం బెల్టు షాపులకే

**-పట్టి పట్టనట్లు ఆబ్కారి శాఖ,విజిలెన్స్ శాఖ.**

**-మద్యం కృత్రిమ కొరత సృష్టిస్తున్న సిండికేట్ వైన్ షాపులు**

**-మద్యం వినియోగదారులకు బీర్లు,బ్రాండెడ్ మద్యం కొరత**

**-మూడు వైన్ షాపుల సిండికేట్ నడిపించేది పేరుమోసిన లిక్కర్ డాన్ ..**






బయ్యారం:ఆగష్టు. 10.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలో పేరుకే మూడు వైన్ షాపులు ,అంతా ఒక్కరే నడిపిస్తున్నారు. ..సమ్మక్క ,శ్రీరామ ,కనక దుర్గ వైన్ షాపులు సిండికేట్ తో మండలంలో మద్యం కొనుగోలుదారులకు జేబులకు చిల్లు పెడుతూ, బెల్టు షాపులకూ మద్యం గ్రామ గ్రామాన ప్రయివేటు ఆటో వాహనాల నుండి ఏరులై పారిస్తున్నారు.ప్రతినెల ఆబ్కారి ఇండెంట్ మద్యం వైన్ షాపులలో పెట్టరు. అంతా బెల్టులకే తరలించి ఎక్కువ రేట్లకు సొమ్ము చేసుకొని కోట్ల రూపాయలు గడిస్తున్నారు.రోజు ఉదయం నుండి రాత్రి వరకు సుమారుగా 10 ,15 ప్రయివేటు వాహనాలలో ఆటోలలో ,ట్రాలీలో మద్యం తరలిస్తున్నారు.బ్రాండెడ్ మద్యం ,బీర్ ,మాత్రం ఆ షాపులలో చూద్దామన్నా కనపడవని, షాపులలో ఎమ్ ఆర్ పి రేట్లకు అమ్మితే గిట్టుబాటు కాదని ,గుట్టుగా తమ పని కాజేస్తున్నారని వినియోగదారుల ఆరోపిస్తున్నారు.అదే బెల్టు షాపులలో ఎప్పుడూ మద్యం అందుబాటులో ఉంచుతూ బాటిల్ కు 15 నుండి 20 రూపాయలకు అధనం రేట్లకు బెల్టుకు ట్రాన్సు పోర్టు అవుతున్నాయి. వైన్ షాపులలో మద్యం ఛీఫ్ లిక్కర్ సీసాలు పెట్టి మా షాపులలో ఎమ్ ఆర్పీ రేట్లకే అమ్ముతున్నట్లు గంభీర్యం చూపెడుతున్నారు.

## సిండికేట్ లిక్కర్ సీసాలపై ...కోడ్ మార్కుతో బెల్టుకు మద్యం యదేచ్ఛగా తరలింపు....

మండలంలో ఎస్.ఎస్.కే స్టిక్కర్ లు ముద్రించి మద్యం బాటిల్ పై అతికించి వారి లిక్కర్ మాఫియా ,సిండికేట్ స్టిక్కర్ లు ఉంటే ఆ బెల్టు షాప్ లో మద్యం అమ్మాలి . ఎస్ అంటే శ్రీరామ ,ఎస్ అంటే సమ్మక్క ,కే అంటే కనక దుర్గ వైన్ షాపులు అన్న మాట , స్టిక్కర్ లేదంటే వారిపై కేసులే , మండలంలో మూడు షాపుల మద్యం కాదని వేరే ప్రాంతంలో మద్యం తెచ్చి అమ్మినా ,లేదా ,దావుత్ లకు ,పండుగలకు వేరే ప్రాంతం నుండి మద్యం తేస్తే. సిండికేట్ లిక్కర్ ప్రయివేటు వారి మద్యం స్వాదీనం చేసుకొని నానా యాగి చేసిన సంఘటనలు గతంలో కోకొల్లలు ,సిండికేట్ స్టిక్కర్ లతో మద్యం వ్యాపారం జోరుగా సాగుతుంది.

## లిక్కర్ మాఫియా డాన్ కు రాజకీయ అండ...

లిక్కర్ మాఫియా డాన్ రాష్ట్రంలో పేరు మోసిన ఇతను మహబూబాబాద్ జిల్లా డోర్ణకల్ నివాసి ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ చెంతన చేరి లిక్కర్ స్పిరిట్ దందా మూడు పూవులు ఆరుకాయలుగా మద్యం వ్యాపారం వర్ధిలేందుకు ప్లాన్ లు వేసుకొని ఆయన వ్యాపారం యదేచ్ఛగా దశాబ్దాల తరబడి నడిపించడం ఆయన నైజం.ఆయనకు ఎదురు తిరిగి వ్యాపారం చేయాలంటే అవతలి వారికి ముచ్చమటలే.. లిక్కర్ డాన్ పెద్దల ,రాజకీయ నాయకులకు అధికారులకు నెల నెల ఎవరి వాట వారిదే అనో పలువురు చర్చించుకుంటున్నారు.

## చేష్టలుడిగి చూస్తున్న సంభందిత అధికారులు...

మండలంలో సిండికేట్ మద్యం దందా తెలియదా అంటే తెలుసనే చెప్పవచ్చు, యధేచ్చగా మద్యం బెల్టులకు అధిక రేట్లకు విక్రయిస్తేనే ప్రభుత్వం నకు ఆదాయం ,వాటిని ఒపితే ఎలా అంటారు.ఇక్కడ లిక్కర్ మాఫియా సేఫ్ ,బెల్టు షాపులు నిర్వహకులు సేఫ్ అంతా మద్యం తీసుకొని వినియోగించే వారికే జేబులు ,చిల్లు ,వారి ఆరోగ్యం హరి. ఇంత జరుగుతున్నా సంభందిత ఆబ్కారి శాఖ ,విజిలెన్స్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడంలో ఆంతర్యం ఏమిటని మద్యం దారులు ఆరోపిస్తున్నారు

# ఏజెన్సీ గ్రామ యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా పోలీస్ ల ఆధ్వర్యంలో క్రీడ పోటీలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్

## - పోటీలో పాల్గొని దెబ్బలు తగిలిన క్రీడాకారులకు 108 లిసిబ్బంది ప్రథమ చికిత్స



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 10(నిజం న్యూస్)కొత్తగూడ మండలం లో ని రైతు వేదికలో గుడుంబా బాధితులకు పోలీసుల చేయుత కార్యక్రమం నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గుడుంబా బాధిత మహిళలకు చీరల పంపిణీ ఉపాధి కల్పన కై తోపుడు బండ్లు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అలాగే ఏజెన్సీ గ్రామ యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా పోలీస్ ల ఆధ్వర్యంలో వివిధ క్రీడ పోటీలు నిర్వహించారు. అలాగే పోటీలలో దెబ్బలు తలిగిన క్రీడాకారులకు 108 సిబ్బంది టెక్నీషియన్ దస్రు, పైలట్ గోవర్ధన్ ప్రథమ చికిత్స అందించి కొత్తగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ కి తరలించారు.

# మొక్కలు నాటడం జీవితంలో దిన చర్య కావాలి

## - హరిత మిత్ర అవార్డు గ్రహీత. ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాలార్ తండ స్కూల్లో టీచర్ గా ఉన్న దోసపాటి మల్లన్న కు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ వచ్చిన సందర్భముగా శుక్రవారం నైటు మల్లన్న దంపతులను మెమోంటో.(శాలువకు బదులు) టవల్తో సన్మానించి. మొక్కను బహుకరించిన దైద వెంకన్న, ఈ సందర్భముగా వెంకన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ నా జీవితం అంకితం చేసి రాబోయే భావితరాల కోసం నేను కుటుంబం ఉండి కూడా ఎలాంటి వర్కు చెయ్యా కుండఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని పూర్తి స్థాయిలో 3645 రోజులకు 16 లక్షలకు పైగా మొక్కలు నాటను. నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేసి మొక్కలకు నీరు పోసి వాటిని వృక్షాలుగా చేశాను. ఇది గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2018 లక్ష రూపాయల రివార్డ్ ఇచ్చి హరిత మిత్ర అవార్డు తో నన్ను సత్కరించారాని అన్నారు. అలాగే నా చివరి శ్వాస వరకు మొక్కలు నాటుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేల్పుల వీరస్వామి.కొమిరె ఉప్పలయ్య. గుడేల్లి నాగయ్య.కుక్కల ఉప్పలయ్య. జలగం వీరస్వామి. బండ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# సిరిమల్ల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే చందర్ పరామర్శ



రామగుండం ఆగస్టు 10 ,నిజం న్యూస్ మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లు ప్రముఖ సీనియర్ నాయకులు సిరిమల్ల జయరాములు,సీనియర్ పాత్రికేయుడు ముద్ర గోదావరిఖని ప్రతినిధి సిరిమల్ల మధు కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి తండ్రి సిరిమల్ల భూమయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భూమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. భూమయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఆయన లేని లోటు సిరిమల్ల సోదరులకు వారి కుటుంబం కు తీరని లోటని వారన్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులతో పాటు, పద్మశాలి సేవా సంఘం నాయకులు న్యాయవాదులు పలువురు ప్రముఖులతో పాటు, సిరిమల్ల సత్యనారాయణ,శ్రీనివాస్,సిపిఐ నాయకులు పుట్ట సాంబయ్య, సీనియర్ టిడిపి నాయకులు కిషన్ రావు లతో పాటు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా జర్నలిస్టు యోగి రెడ్డి తన కూతురితో సహా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదుకోవాలి

## - పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు10(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని కడు పేదరికంలో మగ్గుతున్న మానసికంగా ఆర్థికంగా కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేసి ఆత్మహత్య చేసుకుంటున్న జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి జర్నలిస్టులను ఆదుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అయిన మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలోని యువ జర్నలిస్టు యోగి రెడ్డి తన కూతురితో సహా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం వెంటనే ఈ కుటుంబానికి వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు వరంగల్ జిల్లాలో జర్నలిస్టుల ఆత్మహత్యలు వరంగల్ జిల్లా జర్నలిస్టుల సంఘాలు యూనియన్లు నాయకులు జర్నలిస్టులకు మనోధార్యాన్ని ఇవ్వాలని మానసిక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలని వారి కుటుంబాలను కాపాడాలని పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ జర్నలిస్టు సంఘాలను కోరారు జర్నలిస్టుల ఆత్మహత్యలను ఆపాలని మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు

# సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా గుగులోత్ సంతోష్ నాయక్ నియామకం...



స్టేట్ బ్యూరో ఆగస్టు 10 (నిజం న్యూస్) సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ హైదరాబాద్ సరూర్ నగర్ లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ కొత్తపేట లో నిర్వహించారు ఈ సందర్భంగా సేవాలాల్ విద్యార్థి సేన లో 2015 నుంచి పని చేస్తూ కాకతీయ యూనివర్సిటీ మరియు ఉమ్మడి వరంగల్ విద్యార్థి సేన అధ్యక్షుడు గా తర్వాత రాష్ట్ర సేవలాల్ విద్యార్థి సేన వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన యొక్క బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహించారు ఎంతో క్రమశిక్షణతో గిరిజన విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న గూగులోత్ సంతోష్ నాయక్ సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గూగులోత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విద్యార్థుల హక్కుల సాధనలో పోరాటం చేస్తూ ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పోరాటాలు చేసి సాధించి గిరిజన విద్యార్థులకు వారికి తోడుగా మేము ఉన్నామని భరోసాని ఇవ్వడానికి తొరలోనే రాష్ట్ర యాత్రను చేసి వారి సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకుపోతానని మరియు వారి యొక్క హక్కులు సాధిస్తానాని తెలిపారు అలాగే తన యొక్క ఎన్నికకు సహకరించిన సేవాలాల్ సేన వ్యవస్థాపకులు ప్రేమ్చంద్ నాయక్ కి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్ కి సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు చిన్న బాబు నాయక్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జడ్పీటీసి నిధులతో పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ రజితవీరన్న నాయక్



చెన్నరావు పేట రిపోర్టర్ ఆగష్టు 10(నిజం న్యూస్ )మండలంలోని కల్నాయక్ తండాలో మాజీ జడ్పీటీసి పత్తినాయక్ 2.50 లక్షల నిధులతో సైడ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ రజితవీరన్న నాయక్.ఈ కార్యక్రమం లో గుగులోతు రవి, యాకుబ్, భద్రు,బాణోత్ బిక్కు,ఆంగోత్ గోవింద్, లావుడ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర ఎకరాల పత్తి చేను రాత్రికి రాత్రే పీకేసిన దుండగులు



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 10(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామానికి చెందిన నాగబోయిన కైలాసం అనే రైతు గత మూడు సంవత్సరాల నుండి తన పంటను నష్టపోతున్నట్లు తెలిపారు.శుక్రవారం రాత్రి వేళల్లో తన పత్తి పంటను పీకేసినట్లు, గతంలో మొక్కజొన్న చేనుపై గడ్డి మందు కొట్టారని, పెరిగిన వరి నారుని కోసారని, విద్యుత్ మోటార్ను బాయిలో పడేసారని,వారం రోజుల క్రితం ఎకరం పైచిలుకు పత్తిని పీకేయగా స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు మళ్లీ అంతలోనే పూర్తి పంటను పికేసినట్లు తెలిపారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ సిఐ చంద్రమోహన్ మరియు చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగారు.వెంటనే ఘటనకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

**- చట్టాలను గౌరవించండి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



వనపర్తి బ్యూరో 10 ఆగస్టు (నిజం న్యూస్) : వనపర్తి జిల్లా ప్రజలకు, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులకు విజ్ఞప్తి ఏమనగా గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు, వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కావున అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుంది. కావున అందరికీ విజ్ఞప్తి చట్టాలను గౌరవించి అందరూ చట్ట పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నాము.

# చిల్కానగర్ డివిజన్ లో 54 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన, ఎమ్మెల్యే బండారి - కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10, నిజం న్యూస్ )ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిలికానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి డివిజన్లోని పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు,చిల్కానగర్ డివిజన్లోని బ్రహ్మంగారి ఆలయం నుండి మల్లికార్జున్ నగర్ వరకు చిల్కానగర్ మర్రిచెట్టు నుండి శివాలయం వైపు సుమారు 54 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడున్నర సంవత్సరాలలో సుమారు 75 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని, ఆనాటి చిల్కానగర్ కి ఇప్పుడున్న చిల్కానగర్ కి ఎంతో అభివృద్ధి చెందిందని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఐక్యంగా ఉండి డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఎటువంటి సమస్య లేకుండా తమ దృష్టికి తీసుకువచ్చి పనులు పూర్తి చేస్తున్నందుకు వారిని నేను అభినందిస్తున్నానని అన్నారు,డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్ ని మరింత అభివృద్ధి చేసే అవకాశం దొరికినందుకు, నా వెంట ఉండి నాకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్న చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు, అదేవిధంగా డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో సీవరేజ్ పైప్ లైన్ వేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అవన్నీ కూడా దశలవారీగా పనులు పూర్తి చేస్తానని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అన్నారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సీనియర్ నాయకులు వి బి నరసింహ, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోల్కొండ జగన్, సీనియర్ నాయకులు వాస్ ,పిట్టల నరేష్ , చీర్యాల శ్రీని,మాస శేఖర్, నర్సింగ్ రావు, పండ్ల కిషన్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, గూడూరు రమేష్, అల్లిబిల్లి మహేందర్, యాదగిరి, పోచయ్య, బాలు షఫీ, హనీఫ్, గౌస్, శంకరన్న, అశోక్ చారి, జిల్లాల ప్రవీణ్ బాలేందర్, కుమార్ ,నర్సింగ్ నేత, సుందర్, పాపి రెడ్డి, బాబు,ప్రసాద్ చారి , నరసింహ చారి,కిరణ్, ఆటో బాలు, సుభద్ర, ఆండాలు, శైనాజ్, అనసూయ ,లక్ష్మి ,సత్యవతి, ఉమా ,శారద, పెద్ద ఎత్తున మహిళలు బస్తీ వాసులు మొదలగు వారు పాల్గొన్నారు

# మూవీ డైరెక్టర్ జానకిరామ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి



నిజం న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోపాల్ పేట్ మండల కేంద్రంలో హనుమాన్లగడ్డ చెందిన మూవీ డైరెక్టర్ కోమరి జానకిరామ్(44) ఆర్థిక సమస్యలతో గురై సోమవారం రోజున హైదరాబాదులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న గోపాల్ పేట్,రేవల్లి మండలాల ఇంచార్జ్ మందా సత్య శీల రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు నేరుగా జానకిరామ్ స్వగృహానికి వచ్చి తల్లి అనంతమ్మ ను ఓదార్చి భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యుల మనో ధైర్యం కల్పించి తన వంతు గా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతమ్మకు 20,000/- అక్షరాల ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జానకిరామ్ తమ్ముడు బాలకృష్ణ భావోద్వేగానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయిన నేటి వరకు ఆచూకీ తెలియలేదు అని కుటుంబ సభ్యులు చెప్పారు. జానకిరామ్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న,కేతేపల్లి వెంకటయ్య,కొంకలి మల్లేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,తెలుగు బాలయ్య,కొంకలి రవి,కొంకలి వెంకటేష్,బైండ్ల భాస్కర్,చిన్న, శ్రీశైలం,కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నక్క వాగు పై స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- హన్మాజీపేటలో బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన**
**- వెంటనే తాత్కాలికంగా మట్టి రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశం**



వేములవాడ,ఆగస్టు 10,(నిజం చెపుతాం) వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని నక్కవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను అటువైపుగా ఓ కార్యక్రమానికి వెళుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాసేపు ఆగి స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులతో కలిసి చర్చించారు. వెంటనే కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి బ్రిడ్జి నిర్మాణ పనుల పక్కన వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అదే స్థానంలో పైపులైన్ల సహాయంతో మట్టి రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని విప్ కోరారు. దీంతో ఆది ఆదేశాలతో స్థానిక గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల వాహనదారుల సమస్య తీరనుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు , ప్రజలకు కష్టాలు..!

**- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది.**
**- నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, 4 వేల రూపాయల వృద్ధాప్య పింఛన్లు, మహిళకు 2500 రూపాయల ప్రస్తావన లేదు.**
**- రేవంత్ రెడ్డి మాటలకు మోసపోయామని, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.**



అమనగల్ ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):భారతీయ జనతా పార్టీ అమనగల్ మున్సిపాలిటీ రూరల్ కార్యకర్తల కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ హాజరైన నర్సింహ గౌడ్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ జడ్పీటీసీ కండే హరిప్రసాద్. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. రైతులకు రైతుబంధు పదివేల నుండి 15 వేలు చేస్తామన్నారు. కౌలురైతులకు 12 వేలు ఇస్తా అనిఇవ్వలేదు. చదువుకొనే అమ్మాయిలకు స్కూటీ కొనిస్తామని ఇవ్వలేదు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, 4 వేల రూపాయల వృద్ధాప్య పింఛన్లు, మహిళకు 2500 రూపాయల ప్రస్తావన లేదు. రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదు. తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారు. రేవంత్ రెడ్డి మాటలకు మోసపోయామని తెలంగాణ ప్రజలు అంతర్మదనం పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే దిగజారిపోయింది అంటున్నారు. విశ్వాసానికి , విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో బిజెపికే పట్టం కడతామనే భావన ప్రజల్లో వచ్చింది. బిజెపి అన్ని ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటుంది. గ్రామ పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్ దగ్గర నుండి జిల్లా పరిషత్ వరకు. మున్సిపాలిటీ కౌన్సిలర్ వరకు గెలుపే లక్ష్యంగా మనం అందరం సీరియస్ గా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, రూరల్ అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ,మున్సిపాలిటీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, విజయ్ కృష్ణ చెన్నకేశవులు, కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు, భగవాన్ రెడ్డి, గాజుల మల్లయ్య శ్రీనివాస్ (కేకే ) గోజ్జె ఆనందు, రావిరథోడ్, వరికుప్పల శ్రీను, వడ్డే రాజు, అశోక్ యాదవ్, నాగిళ్ళ లక్ష్మణ్, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను అకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, కలెక్టర్

**- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**- స్వచ్ఛత పరిశుభ్రత పాటించాల**



వేములవాడ,ఆగస్టు 10,(నిజం చెపుతాం) విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం లో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయం లో స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

# గోశాలలో కోడెలకు సకల వసతులు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-అధునాతన పద్ధతుల్లో షెడ్లు నిర్మాణం**
**-జీవాలకు మేలైన దాణా, పచ్చగడ్డి**



వేములవాడ,ఆగస్టు 10,(నిజం చెపుతాం) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయగోశాలలో సకల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి చెందిన తిప్పాపూర్ లోని గోశాలలో ఆలయ నిధులు రూ. 61 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి, ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం అదే ఆవరణలో రూ. 66 లక్షలతో నిర్మించిన మూడు షెడ్లను ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా వేములవాడ జాతర గ్రౌండ్ వద్ద ఉన్న ఆలయ గోశాలలో రూ. 50 లక్షల అంచనాలతో రెండు షెడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. వన మహోత్సవంలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి చెరువు ప్రాంగణంలో కదంబ మొక్కలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఆలయ ఈఓ కలిసి నాటారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ రాజన్న ఆలయంలో ఆ స్వామి వారికి కోడే మొక్కు చెల్లించడం అత్యంత ప్రీతి పాత్రమైనదని వివరించారు. చాలామంది భక్తులు స్వామివారిని దర్శించుకుని కోరిన కోరికలను తీర్చు తండ్రి అని ఎంతో ఇష్టంగా స్వామి వారికి కోడే మొక్కులను చెల్లించుకుంటారని, గోవులకు కోసం అధునాతన పద్ధతులలో మరిన్ని నూతన షెడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. సీఎం, దేవాదాయ శాఖ మంత్రి సూచనలతో కలెక్టర్ తో కమిటీ వేసి భక్తులు చెల్లించిన కోడలను పేద రైతులకు అందించామని గుర్తు చేశారు. కోడెలకు అధునాతన వైద్యం అందిస్తూ, నాణ్యమైన దాణా, పచ్చి గడ్డి అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా ఆలయ సువిశాల ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. దేవాలయానికి అనుబంధమైన చెట్లను ఎంపిక చేసుకొని వాటిని నాటడం జరుగుతుందని వివరించారు. రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, దానికి నిదర్శనమే మొన్నటి బడ్జెట్లో 50 కోట్ల నిధులను కేటాయించామని తెలిపారు త్వరలో శృంగేరి పీఠానికి వెళ్లి వారి అనుమతితో ఆలయ విస్తరణ చేపడతామని పేర్కొన్నారు.

# బిజెపి భద్రాచలం మండల కార్యవర్గ సమావేశం




భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ పిలుపుమేరకు మండల కార్యవర్గ సమావేశం స్థానిక కుంజా ధర్మ నివాసము నందు మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. మాట్లాడుతూ. హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఆగస్టు 11 నుండి 15వ తారీకు వరకు కార్యక్రమాలను వివరించారు. ఆగస్టు 12 నుండి 14 వ తారీకు వరకు మహనీయుల విగ్రహాల దగ్గర స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రం చేయాలని. 12వ తారీకు నుండి ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షుడు ప్రతి కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకుల వరకు తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చినారు. పట్టణములోని వీధులలో జెండాలను ఇవ్వాలని అన్నారు. అనంతరం మండల సమావేశంలో ఐదు తీర్మాలను ప్రవేశపెట్టడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రైతు రుణమాఫీ రైతు భరోసా ఇటువంటి ఆంక్షలు విధించకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని. కొంతకాలంగా కురుస్తున్న వర్షాలు వరదల కారణంగా పట్టణములోని చివర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి అట్టివారికి ప్రభుత్వం పదివేల రూపాయలను ఇచ్చి. వారికి డబల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని. పట్టణానికి ఆయప్పటైన కరకట్టను. ప్రతిష్ట పరచాలని. పట్టణము లోని డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు. వీధిలైట్లు వీటిపై గ్రామపంచాయతీ దృష్టి సారించాలని. భద్రాచలం అభివృద్ధికి పక్కనున్నఐదుగ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్. త్రినాధ రావు. ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న. ముత్యాల శ్రీనివాస్. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు. ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవ్. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మునిశెట్టి నిఖిల్ .బీజేవైఎం జిల్లా కార్యదర్శి అన్నం హరీష్ .మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్. ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ముత్యాల చంద్రశేఖర్. మండల ఉపాధ్యక్షులు గద్దం శ్రీహరి. అల్లాడి వెంకట సుబ్బారావు. మండల కార్యదర్శి కానసాని శ్రీనివాస్. దొంతు నాగమణి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో వైద్య శిభిరం



కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 10 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామం లో గ్రామ పంచాయతీ కార్యాలయం లో వైద్య శిభిరం నిర్వహించి వైద్య పరీక్షలు జరిపి షుగర్, బీపీ, జ్వరం, వైరల్ ఇతరత్రా లక్షణాలు ఉన్న వారిని గుర్తించి మందులు, రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు ఎం.ఏ.అజీజ్, బోయ నర్సింహ్,కారోబార్ రవి, చంద్రకళ,గ్రామప్రజలు వైద్య సిబ్బంది ఏ.ఎన్.ఎం సువర్ణ, సుజాత, ఆశలు కవిత, సరస్వతి, జయమ్మ, పీహెచ్సీ హెచ్. ఈ.ఓ ఆంజనేయులు,, వాహిదున్నిసా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంఘీ స్వామి యాదవ్ జన్మదిన వేడుకలు

**- శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10,( నిజం న్యూస్ )చిల్కానగర్ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మల్లికార్జున్ నగర్ కాలనీ రావడం జరిగినది కాలనీలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగినది శనివారం బిజెపి ప్రధాన కార్యదర్శి, కాలనీ అధ్యక్షులు సంఘీ స్వామి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కాలనీవాసుల సమక్షంలో శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అలాగే చిలకనగర్ లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారిని కోరడం జరిగినది, సంగి స్వామి యాదవ్ చిల్కానగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షులు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో వైద్య శిభిరం





తంగళ్లపల్లి, ఆగస్ట్ 10, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ అధ్యక్షుడు మొహమ్మద్ హామీద్, అపోలో డయాగ్నస్టిక్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో స్థానిక మార్కండేయ టెంపుల్ నందు మెగా వైద్య శిభిరం ఫ్రీ మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ లో షుగర్, కొలెస్ట్రాల్ ఫ్రీ చెకప్ కు సంబందించి దాదాపు100 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారూ. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హామీద్ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగం గౌడ్, నాయకులు మచ్చ శ్రీనివాస్, సుద్దాల కరుణాకర్, బిఆర్ఎస్ నాయకుడు క్యారం జగత్, టిడిపి నాయకుడు మచ్చ ఆంజనేయులు, హ్యూమన్ రైట్స్ జిల్లా మహిళా అధ్యక్షురాలు షాహిదా బేగం, హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి వంగ శ్రీకాంత్, అపోలో డయాగోస్నిక్ నిర్వాహకులు కూసం రాజు, టి నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు, అన్నార్తులకు 1203 రోజులుగా అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ,ఆగస్టు 10,(నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1203 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ భీమేశ్వర, రాజన్న ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, నంది సాయి కుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి స్నేహపూర్వక పర్యటన

భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రోటరీ క్లబ్ భద్రాచలం జిల్లా గవర్నర్ స్నేహపూర్వక పర్యటన సందర్భంగా హీల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించటం జరిగింది. తరవాత స్థానిక రాఘవ నిలయంలో జరిగిన పార్తికేయుల సమావేశం లో గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ భద్రాచలం ఈ గ్రామీణ ప్రాంతం లో గత 37 సంవత్సరాలు గా చేస్తున్న చేవాలు కొనియాడారు అలాగే భద్రాచలం క్లబ్ జిల్లా నుంచి నా వంతు సహకారం అందిస్తాను అని చెప్పటం జరిగింది. ఈ కార్యమంలో ప్రెసిడెంట్ దార బాలాజీ ,సెక్రటరీవిద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్,ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ పి.శ్రీ మహాలక్ష్మి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఫీ, వీరయ్య , మునికేశవ రావు, సుధాకర్ రెడ్డి, గుప్త,యశోద రాంబాబు, మధు, జాకరయ్య, అజయ్ కుమార్, నాగేశ్వరరావు, వసంత రావు, వైస్ ప్రసిడెంట్ అజీమ్ సభ్యులు చలపతి, పాషా,శేషుకుమార్, రామకృష్ణ,బాలు మహేంద్ర, ప్రసన్న ,నరసింహారావు,రాజశేఖర్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఇలాపురం -ఏటూరునాగారం ప్రధాన రహదారి పై క్యూ కట్టిన ఇసుక లారీలు



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 10(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
పినపాక మండలంలోఇలాపురం – ఏటూరునాగారం ప్రధాన రహదారి పైన ములుగు జిల్లా లోని వెంకటాపురం మండలంలో గల ఇసుక ర్యాంప్ లకు వెంకటాపురం నుండిఏటూరునాగారం మీదిగా ఇలాపురం బ్రిడ్జి వరకు ప్రధాన రహదారిపై క్యూ కట్టిన ఇసుక లారీలు మనిషి వస్తే తప్పుకోవడానికి అవకాశం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారులు పోలీస్ వారు ఈ పరిస్థితి పై ద్రుష్టి పెట్టి లారీ లను ప్రధాన రహదారి పై నిలపకుండా తగు సూచనలు చేయవలసినదిగ రహదారి పైన ఉన్నటువంటి గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు

## ప్రపంచం ఆదివాసి దినోత్సవ సందర్బంగా కొమరం బీమ్ విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 10(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట లో నిన్న 09న రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులు ఆదివాసి ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జానంపేటలో కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి కొమరం భీమ్ ఆశయాల గురించి జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో జానంపేటలో ప్రపంచ ఆదివాసి ప్రోగ్రాము నిర్వహించడం జరిగినది ఉమ్మడి జానంపేట గ్రామపంచాయతీ భారీగా తరలి వచ్చినటువంటి ఆదివాసి నాయకులు జై ఆదివాసి జై జై ఆదివాసి జై కొమరం భీమ్

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం ఆగస్టు 10 ( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కూనవరం రోడ్డు నందు బి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సమావేశాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ గవర్నర్, ఆర్ టి ఎన్.డి. సాంబశివరావు,బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ఆర్ టి ఎన్.అధ్యక్షులు మేడిపెద్ది రమేష్ బాబు, ఆర్ టి ఎన్ కార్యదర్శి గంజి సంపత్, ఆర్ టి ఎన్ ట్రెజరరీ ధనకొండ రాఘవయ్య, మరియు రోటరీ క్లబ్ సభ్యులు బొలిశెట్టి రంగరావు, ఎం నర్సారెడ్డి, ఎండి జిందా, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు హోమియో వైద్య శిబిరం పరీక్షిస్తున్న డాక్టర్ వెంకటేశ్వరరావు



భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని ఆల్ పెన్షనర్స్ భవనం నందు ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వృద్ధులకు హోమియో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా హోమియోవైద్యులువెంకటేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా సరఫరా చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియో వైద్యం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు నయం అయ్యే అవకాశాలు ఉన్నాయని హోమియో వైద్యం సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా ఉంటాయని గతం కన్నా ఇప్పుడు హోమియో వైద్యం అందరికీ అందుబాటులో ఉందని వృద్ధులకు హోమియో వైద్యం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజా జీవనంలో అనేక మార్పులు వచ్చాయని అధిక వత్తులు రసాయనాలతో కూడిన ఆహారాలు తినడం వలన అనారోగ్యం పాలు అవుతున్నామని శరీరానికి కావలసిన శ్రమ లేకపోవడం వ్యాయామాలు చేయకపోవడం,మానసిక శారీర దృఢత్వాన్ని కోల్పోతున్నామని ఆయన అన్నారు. వృద్ధులైతే యోగ వంటివి చేయొచ్చని యువకులైతే పలు రకాల వ్యాయామాలు చేసే అవకాశం ఉంది వాటిని క్రమం తప్పకుండా పాటిస్తే ఆరోగ్యంగా ఉంటామని ఆయన సూచించారు. హోమియో వైద్యం సురక్షితమైన వైద్యమని ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రతి ఒక్కరు హోమియో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్ డిపార్ట్మెంట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. సుమారు 230 కి పై గా వృద్ధులకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్యం అందించామని ఆయన ప్రకటించారు. ఈ వైద్య శిబిరం లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ గౌడ్, ఫార్మసిస్ట్ రత్నావళి, విజయ్ కుమార్ పించనర్స్ అసోసియేషన్ సభ్యులు భూషణరావు, హనుమంతరావు, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజ్ కు ఆదివాసీసేన జిల్లా కమిటీ అభినందనలు



భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండల కేంద్రం లో గిరిజనులు కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కోట్ల రూపాయలు తో అంబులెన్సు తో కూడిన పక్క ప్రభుత్వ ఆసుపత్రి గిరిజన క్రీడాకారులు కోసం దుమ్ముగూడెం లో 2 కోట్ల రూపాయలు తో ఇండోర్ స్టేడియం,త్వరలో ఆదివాసీ సంఘాలతో.ప్రజాప్రతినిధులతో. పౌర సన్మానం భద్రాచలం, ఆగస్ట్ 10: జిల్లా శాంతిభద్రతలు చూసే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో గిరిజనుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, అలాగే దుమ్ముగూడెం మండల కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మించడం పట్ల జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు గిరిజనుల పక్షాన, ఆదివాసి సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లాకో -కన్వీనర్ వజ్జా సురేష్,జిల్లా నాయకులు శెట్టిపల్లి శ్రీను, చింత అరుణ, కోర్స నరేష్,రాజేశ్వరి, నాగరాజు తెలిపారు.శనివారం భద్రాచలం లో జరిగిన ఆదివాసీ సంఘాలు మరియు ఆదివాసీసేన జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో వజ్జా సురేష్, శెట్టిపల్లి శ్రీను మాట్లాడుతూ ఆదివాసీ తెగల అంతర్జాతీయ దినోత్సవం ను పురస్కరించుకొని బాల్యవివాహాల ద్వారా ఎదుగుదల పైన చూపే ప్రభావం తో పాటు, ఆదివాసీ లలో స్వతహాగా వచ్చే క్రీడా నైపుణ్యాల పట్ల, ఆదివాసీలకు – ప్రస్తుత సమాజం మధ్య వున్న అంతరాలతో పాటు, ఉన్నత చదువుల ద్వారా , ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి గర్వకారణంగా ఆదివాసీ సమాజం, యువత ముందుకు వెళ్ళడానికి దిశా నిర్దేశం తో చేయడం తో పాటు, అండగా నిలుస్తునందున వారికి మరోమారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు ఈ సందర్భం గా తెలియజేశారు.

## వక్ఫ్ చట్టంలో మార్పులు తగవు యధావిధిగా కొనసాగించాలి




శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ ఆగస్టు 10 శనివారం ( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పెట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ ఆఫ్ తెలంగాణ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు 40 పాయింట్లు సవరణ చేయడానికి ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ బిల్లు పూర్తిగా ముస్లింలకు వ్యతిరేకం ఈ దేశం వివిధ మతాలు వివిధ భాషల ప్రజలు నివసించే లౌకిక దేశమని పేర్కొంటూ 1995 ఒక బోర్డ్ యాక్టు 2013 లో సవరణలు చేశారని ఇవి భారతీయ ముస్లింలకు సంబంధించిన ఆస్తులని వక్ఫ్ అంటే గిఫ్టు ఇది మా పూర్వీకుల ఆస్తి అని సెక్షన్ 38 ప్రకారం టైటిల్ డిడ్ ప్రకారం ఒక బోర్డుకి అందించడం జరుగుతుందని రాబోయే కాలంలో ముస్లింలకు ఉపయోగపడేలా మస్జిదులు, మదర్సాలు, ఈద్గా, కబిరిస్తాన్ కు ఇచ్చారన్నారు ఈ బిల్లును ముస్లిం సమాజం వ్యతిరేకిస్తుంది ఈ బిల్లును పార్లమెంట్లో ఇండియా కూటమి మొత్తం వ్యతిరే కించిందని గుర్తు చేశారు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో 13 మందిగా ఉంటే సభ్యులను 23 మందికి పెంచాలని భావిస్తున్నారని ఈ ఆస్తులు ముస్లింలకు సంబంధించినవి కానీ వీటి కమిటీలో ముస్లిం ఇతరులను సభ్యులుగా చేర్చాలనుకోవడం సమాజం కాదన్నారు ముస్లిం వక్ఫ్ బోర్డులో ముస్లింల హక్కులను కాలరాయడం మూర?త్వమే అన్నార వక్ఫ్ చట్టం సవరణకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు వక్ఫ్ చట్టం సవరణ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో షేక్ ఖాజా పాషా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ, మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ,బి. గోపాల్ నాయక్ కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, మహమ్మద్ అజార్ ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ, మహమ్మద్ నసీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ,ఎమ్. ఏ. నదీమ్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రషీద్ 104 కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి

### - మాజీ జెడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి




మహేశ్వరం, ఆగస్టు 10 నిజం, న్యూస్ ప్రతినిధి:పేదలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిధిలోని చిన్నతూప్రా గ్రామంలో ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకొని ప్రజలు ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ శిబిరానికి మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారనీ ఆమె తెలిపారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు నివాసముంటున్న ప్రాంతాల్లో ఉచితంగా సేవలందించాలనే లక్ష్యంతో ఆర్ట్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమనీ ఆమె తెలిపారు. ఈ ప్రాంతంలో 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ పేద ప్రజల ఆరోగ్యం పట్ల ముందడుగు వేస్తుందని ఆమె తెలియజేశారు. బిపి, షుగర్, విటమిన్స్ లోపం ఉన్న రోగులకు మందులు పంపిణీ చేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించినట్లు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి, గ్రామస్తులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, వల్లస్ రాఘవేందర్ గౌడ్,మధరం నరసింహ గౌడ్,గొల్లూరి రాజు, మనికొండ అంజయ్య, ఎండి పాషా, పసులాదీ రఘు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యాదయ్య, కంది రమేష్, రాజు నాయక్, రమేష్, లోకేశ్వర్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ విజయ రంగ, డాక్టర్ నరేష్, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డీవీఆర్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూత



చేవెళ్ల, ఆగస్టు 10 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిత్యం యువత సాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఆ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంతో చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్ల యువ నాయకులు గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకొచ్చి చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషాకు రూ.45,000 ఇచ్చి చేయూతనందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొందరు యువత పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో అలాంటివి నివారించేలా నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గుడుపల్లి వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సప్తపది లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణి



పెనుబల్లి, ఆగస్ట్ 10(నిజం న్యూస్ ) లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి యం బంజర్ ఆధ్వర్యంలోశనివారం క్లబ్ సభ్యుడు లయన్ రామడుగు రాజా పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో విఎం బంజర్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికులకు యూనిఫాం అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్స్ లయన్ మిట్టపల్లి జనార్దన్, లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, క్లబ్ బాధ్యులు లయన్ పెరుమాళ్ళ రామారావు, లయన్ నాళ్ళ జయరాం, లయన్ బెజవాడ మల్లికార్జునరావు, లయన్ చెన్ను కిషోర్, లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, లయన్ సుంకర సత్యనారాయణ, లయన్ బజ్జూరి నాగేశ్వరరావు, లయన్ దీవెల మంగపతిరావు, లయన్ నేరేటి బాబురావు, లయన్ బోడా చెన్నారావు, లయన్ శీలం మాధవరెడ్డి, లయన్ నాళ్ళ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు,యువతకు,మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక శుభాభినందనలు

### - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం ఆగస్టు 10 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం:ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మండల గ్రామీణ ప్రాంతాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగ వాతావరణంల జరుపుకొని ఆదివాసుల ఐక్యతకు నాందిపలికేలా కార్యక్రమం నిర్వహించు కోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, ఆదివాసి పెద్దలకు ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు, యువతకు, మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక శుభాభినందనలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించబడ్డ ఐటీడీఏ అధికారులు, ఆదివాసి గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, తక్కువ సమయంలోనైనా వారికి అప్పగించిన పనిని చాలా బాధ్యతగా నిర్వహించారని, వేడుక నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారని తెలిపారు. శుక్రవారం మహనీయుల విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించిన దగ్గర నుండి ఆదివాసి భవనంలో నిర్వహించే కార్యక్రమానికి వివిధ సంస్కృతిక బృందాలతో కన్నుల పండుగల నృత్యాలతో ఐకమత్యంగా కలిసి వచ్చి అతిథుల ప్రసంగాన్ని బాధ్యతగా వీక్షించి,వారిలోని ఉత్సాహాన్ని తెలపడం చాలా సంతోషం కలిగించిందని తెలిపారు.ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, అనధికారులకు గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఇదే ఉత్సాహంతో ఆదివాసుల ఐక్యతను చాటుకుంటూ ముందుకు సాగాలని, మహనీయుల ఆశయాలను పోరాటాల స్పూర్తితో ముందడుగు వేయాలని కోరారు.

## పినపాక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో రేపు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడును



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 10(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక రేపు ఉచిత కంటి వైద్య పరీక్షలు :- పినపాక,కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం మండలాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి రేపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తాను. కంటి శుక్లాలు ముదిరిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించబడును. ప్రతి ఆదివారం ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును. నా ప్లేస్ లో జాయిన్ కావాల్సిన నేత్ర వైద్యాధికారి పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగంలో జాయిన్ కాలేదు. అతను కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. కాబట్టి నేను ప్రతి ఆదివారం మీకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తాను. రేపు కంటి వైద్య పరీక్షలకు వచ్చువారు నా సెల్ నెంబర్ కి ఫోన్ చేయవలసిందిగా కోరుచున్నాను. 8317684159. జి సంజీవరావు. నేత్ర వైద్యాధికారి.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం




భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హుల వార్షిక ఆదాయం రూ. లక్షన్నరగానూ, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలుగా ఉండాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షలు ఉండాలని సూచించారు. పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇవ్వాలని, అది కూడా స్వైపింగ్ మోడల్ లో ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తెల్లరేషన్ కార్డుల మంజూరుపై త్వరలోనే విధి విధానాలను ఖరారు చేయాలని, ఈ ప్రక్రియలో రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. అలాగే సక్సేనా కమిటీ సిఫారసులను పరిశీలించాలని, ఒక కుటుంబానికి ఒకే తెల్లరేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డు ఉంటే ఇక్కడ తీసి వేయాలని కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

## మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు పునరుద్ధరించండి

### - ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్ వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు

భద్రాచలం ఆగస్టు 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కూనవరం రైల్వే గేట్ నుండి మణుగూరు రైల్వే స్టేషన్ వరకు వీధిలైట్లు పునరుద్ధరించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు శనివారం నాడు మణుగూరు ఏరియా ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాస్ (ఏ జి యం ఇ అండ్ యమ్) వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్ లో వీధిలైట్ వెలగకపోవడంతో రైలు ప్రయాణికులతో పాటు ఇదే రోడ్ లో రాత్రి వేళలో ప్రయాణించే సింగరేణి పునరావాస న్యూ పద్మ గూడెం, మరియు రాయన్న పేట గిరిజనులో రాత్రి వేళలో ఇబ్బంది పడుతున్నారన్నారు వీధిలైట్లు ఏర్పాటుతోపాటు ఆగతాయిలు వాటిని పగలగొట్టకుండా తగు రక్షణ కవచం ఏర్పాటు చేయాలని కోరారు, అదేవిధంగా నిత్యం ప్రజల ప్రయాణ రద్దీగా ఉండే పాతకాటా నుంచి రాజుపేట రోడ్డు వరకు వీధి లైట్లు పునరుద్ధరించాలని కూడా సింగరేణి యాజమాన్యాన్ని ఆయన కోరారు ఆర్. శ్రీనివాస్ సానుకూలంగా స్పందించిన పట్ల సంతోషం చేశారు.



## డీవీఆర్ జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకులు






చేవెళ్ల, ఆగస్టు 10 (నిజం న్యూస్) : చేవెళ్ల శ్రీమంతుడుగా పేరుగాంచిన కాంగ్రెస్ నాయకులు, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు కాంగ్రెస్ యువ నాయకులు గుత్తి మల్లేష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు గుత్తి మల్లేష్ మాట్లాడుతూ.. పిలిస్తే పలికే నాయకునిగా పేరుగాంచిన డీవీఆర్ (దేవర వెంకట్ రెడ్డి) ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. చేవెళ్ల మండల ప్రజలకు ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవలను అందిస్తున్నటువంటి డీవీఆర్ నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ, ప్రజల మద్దతుతో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వీరభద్ర స్వామి గుడికి విరాళం



చేవెళ్ల, ఆగస్టు 10 (నిజం న్యూస్) బీజేపీ నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి పామెన గ్రామంలో నిర్మిస్తున్న వీరభద్ర స్వామి గుడికి విరాళంగా రూ.51,000 లను శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అత్తెల్లి అనంత్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులందరికి వీరభద్ర స్వామి ధీవెనలు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, గ్రామ పెద్దలు కొయ్యడ రాములు, దేవరంపల్లి కొమురయ్య, దావల్గారి నరేందర్ రెడ్డి, తెలుగు గురోత్తం, రాజు గౌడ్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అద్దెకు ఆర్టీసీ బస్సులు ఇవ్వబడును

**- మహేశ్వరం డిపో సిఐ అంజమ్మ.**

మహేశ్వరం, ఆగస్టు 10 నిజం, న్యూస్ ప్రతినిధి:అద్దెకు ఆర్టీసీ బస్సులను ఇవ్వనున్నట్లు మహేశ్వరం డిపో సిఐ అంజమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె టి, ఐ, త్రి వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడుతూ.. ఈ శ్రావణ మాసంలో జరిగే శుభకార్యాలు, పెళ్లిళ్లకు అతి తక్కువ ధరకే అద్దె బస్సులను ఇవ్వనున్నట్లు మహేశ్వరం డిపో సిఐ అంజమ్మ, టి, ఐ, త్రి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రైవేటు వాహనాల కన్నా ఆర్టీసీ బస్సు చార్జీలలో రాయితీలు ఎక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు మహేశ్వరం డిపోలో సంప్రదించాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 738 280 4082, 94 90 116830 అనే నెంబర్లకు ఫోన్ చేయాలని వారు సూచించారు.

## భాస్కర్ వైద్య కళాశాల ·యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**- దళిత మహిళ ప్రాణం తీసిన వైద్యుల నిర్లక్ష్యం**

**- ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్**



చేవెళ్ల, ఆగస్టు 10 (నిజం న్యూస్) : మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామానికి చెందిన దళిత దివ్యాంగురాలైన మద్దెపాగ సావిత్రి(30) దాదాపు ఐదు రోజుల క్రితం ఇంటి వద్ద ప్రమాదవశాత్తు జారీ పడడంతో కాలికి గాయమైంది. కుటుంబ సభ్యులు ఆమెను ఆమ్డాపూర్ చౌరస్తాలోని భాస్కర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా కాలు విరిగిందని, ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలపారు. ఈ నేపథ్యంలో వైద్యులు శుక్రవారం ఉదయం ఆమెను ఆపరేషన్ థియేటర్ లోకి తీసుకెళ్లారు. సాయంత్రమైన ఆమెను కుటుంబ సభ్యులకు చూపించలేదు. దీంతో అనుమానం వచ్చి వైద్యులను గట్టిగా నిలదీయడంతో ఆపరేషన్ థియేటర్ లోకి అనుమతించారు. అప్పటికే ఆమె అపస్మారక స్థితిలో ఉండటంతో ఏం జరిగిందని వైద్యులను నిలదీయడంతో పొంతన లేని సమాధానాలు చెప్పారు. దాంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగినట్లు సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ పేర్కొన్నారు. దేవేందర్ మాట్లాడుతూ.. వైద్యులు నిర్లక్ష్యం వహించి ఎక్కువ డోస్ ఇవ్వడం వల్లనే మహిళ చనిపోయిందని, దళిత మహిళ చావుకు కారణమైన భాస్కర్ మెడికల్ కళాశాల యాజమాన్యంపై కలెక్టర్ డీఎంహెచ్ఓ కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాస్కర్ మెడికల్ కళాశాలలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాస్కర్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులతో చికిత్సలు చేయిస్తున్నారని, సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణ లోపంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలు అంటే భాస్కర్ ఆసుపత్రి వైద్యులకు లెక్క లేకుండా పోయిందని అన్నారు. మృతి చెందిన మహిళకు చిన్నచిన్న పిల్లలు ఉన్నారని మహిళా చనిపోవడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. మృతి చెందిన మహిళ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ స్పందించి ఆసుపత్రిని తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆసుపత్రి ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## మాదిగ దండోరా అమరవీరుల త్యాగం వృధా కానివ్వం .... ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జన్నురవి మాదిగ

**- ఢిల్లీలో అంబేద్కర్ ఆడీ టో రీ యంలో అమరవీరుల కృతజ్ఞత సభ ..**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు10(నిజం న్యూస్)మాదిగ అమరవీరుల త్యాగం వృధా కాని యం అని ఎమ్మార్పీఎస్ ఉద్యమ వరంగల్ జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ అన్నారు ఆగస్టు 9 నా ఢిల్లీలో అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల కృతజ్ఞత సభకు హాజరై మాట్లాడారు. ఏ బి సి డి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం అని గుర్తు చేస్తూ మాదిగ అమరవీరులకు కృతజ్ఞతలు తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగలు మాదిగ ఉపకులాలు ఎన్నో ఉద్యమాలు పోరాటాల ఫలితము, పోరాటాల ఫలితమే నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాదిగలు ఆనందం వ్యక్తం చేయడం హర్షనీయం అని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా మాదిగలు వెనుకబడి పోతున్న రని మాదిగ ఉద్యమ వీరుల పోరాటాలను చేసి తమ హక్కుల ,ఆత్మ గౌరవం బ్రతకాలని ఆశయాలను గుర్తించి న సుప్రీంకోర్టు న్యాయమూర్తులుకు అభినందనలు తెలిపారు. వర్గీకరణకు సహకరించిన వివిధ రాజకీయ పార్టీ ల కేంద్ర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసి నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాడిన మాదిగ, మాదిగ ఉపకాలాల ఉద్యమ నాయకులకు సహకరించిన అధికారులకు వ్యాపారులకు శ్రేయోభిలాషులకు ఉద్యమ నాయకులు వారి రుణం మరువలేమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నర్సంపేట డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పలయ్య ప్రేమ్ కుమార్, సాగర్, రాంబాబులు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర ఎకరాల పత్తి చేను రాత్రికి రాత్రే పీకేసిన దుండగులు



చెన్న రావుపేట రిపోర్టర్ ఆగష్టు 10(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామానికి చెందిన నాగబోయిన కైలాసం అనే రైతు గత మూడు సంవత్సరాల నుండి తన పంటను నష్టపోతున్నట్లు తెలిపారు.శుక్రవారం రాత్రి వేళల్లో తన పత్తి పంటను పీకేసినట్లు, గతంలో మొక్కజొన్న చేనుపై గడ్డి మందు కొట్టారని, పెరిగిన వరి నారుని కోసారని, విద్యుత్ మోటార్ను బాయిలో పడేసారని,వారం రోజుల క్రితం ఎకరం పైచిలుకు పత్తిని పీకేయగా స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు మళ్లీ అంతలోనే పూర్తి పంటను పికేసినట్లు తెలిపారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెక్కొండ సిఐ చంద్రమోహన్ మరియు చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగారు.వెంటనే ఘటనకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతు మాట్లాడుతూ:గత మూడు సంవత్సరాలు నుండి ప్రతి పంటను నాశనం చేస్తున్నారని, ఇట్టి విషయాన్ని సి.పి. వరకు కూడా తీసుకెళ్లామని,ఈ వివాదానికి గల కారణం చేస్తున్న వ్యవసాయ భూమి కంటే పట్టాలో ప్రభుత్వ భూమితో సహా ఎక్కువగా ఉండడం, వీరితోపాటు మరొకరు భూమిని కొన్నారని అందులో చేస్తున్న ఉన్న భూమి కంటే ఎక్కువ పట్టాలో ఉందని, తనకు తన పట్టాలో ఉన్నంత భూమిని తనకు ఇవ్వాలని లేదంటే ఏ పంట పండించలేరని, కౌలుకి ఇస్తే కౌలు రైతులను బెదిరిస్తున్నారని రైతు తెలిపారు.వెంటనే పంట నష్టానికి కారకులైన వారిపై,లేని భూమిని మరియు ప్రభుత్వ భూమిని అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్ల పంపిణి





**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

గూడూరు ప్రతినిధి ఆగస్టు 10 (నిజం చెబుతాం)మహబూబాబాద్ జిల్లా గూడూరు, గంగారం, కొత్తగూడ ప్రాంతాలలో మహమ్మారి గుడుంబా కు అలవాటు పడి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వారు నాటు సారా మహమ్మారి ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోయి వారినే నమ్ముకొని ఉన్న వారి జీవితలు చిన్న భిన్నం కాకుండా వారి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %శ్రూ% ఆధ్వర్యంలో డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, గూడూరు నేత్రత్యంలో గుడుంబా బాధిత కుటుంబాలకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ చేయూత గా ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణి చేయడం జరిగింది.ఈసందర్భంగామహబూబాబాద్ డిఎస్పీతిరుపతిరావు మాట్లాడుతూమహబూబాబాద్ జిల్లా ఎస్పీ మహబూబాబాద్ జిల్లా ని గుడుంబా రహిత జిల్లా గా మార్చాలని కంకణం కట్టుకున్నారని, ఆ సంకల్పం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారుమారుమూర పల్లెలలో కూడా గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్ని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ గుడుంబా ఉచ్చులో పడి అమ్మలు, అక్కలు, చెల్లెలు అనాధలై ఏ ఆధారం లేకుండా అవస్థలుపడుతున్నారు అని అన్నారు గుడుంబా వాళ్ళ నష్టపైన వారు మిగితా వారికి గుడుంబా దుష్ప్రభావాలు పై అవగాహనా కలిగించాలని అన్నారు.పోలీస్ కళాబృందలతో గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో సైతం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం కలిగిస్తునాం అన్నారు జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు కోటి, అరవై లక్షల విలువ ఉన్న గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు.పోలీస్ దాడుల వాళ్ళ కొంతమరకు గుడుంబా నిర్ములిచాం. అంతే కాకుండా ప్రజలలో అవాహనగా కల్పించాలనే ఉదేశ్యం తో గ్రామాల్లో తిరిగి వారికి అవగాహన కలిపిస్తునాం అన్నారు.గంజాయి మత్తులో యువత పడొద్దు అని అన్నారు.యువత చెడు మార్గంలో నడవకుండా వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసుకొని గ్రామాలను మంచి వైపు నిండిపించాలని అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.. మారుమూల ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని వద్ద వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవొద్దు అన్ని అన్నారు.గ్రామాల్లో మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దు అన్నారు.కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా గంజాయి, గుట్కా, గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పై వీడియో చూపించారు.అనంతరం భర్తను కోల్పోయి అవస్థలు పడుతున్న వారికి కుట్టుమిషన్లు,తోపుడు బండ్లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న అందరు మహిళలకు చీరలు పంపిణి చేసారు.అనంతరం అందరితో కలిసి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, బయ్యారం రవి,గూడూరు ఎస్.ఐ గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్.ఐ కుశ కుమార్, గంగరం ఎస్.ఐ రవి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గూడూరు సీఐ బాబు రావు మరియు అధికారులకు అభినందనలు తెలియచేసారు

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన లక్కారం గ్రామస్తులు



చౌటుప్పల్,ఆగస్టు10 (నిజంచెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 14న గ్రామంలో శ్రీ మహంకాలమ్మ,శ్రీ ముత్యాలమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మరియు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ మండపంలో శివలింగం,నంది, నాగదేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవానికి కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించిన లక్కారం గ్రామ పెద్దలు నాయకులు,8 వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి భీమయ్య, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నందగిరి వెంకటేశం,ప్రధాన కార్యదర్శి కుడుముల బసవ రెడ్డి,ఉపాధ్యక్షులు కానుగు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిశుపాల్ జన్మదిన వేడుకలు



చేవెళ్ల, ఆగస్టు 10 (నిజం న్యూస్) : బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా ఆ పార్టీ బీఆర్ఎస్వీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో శిశుపాల్ తో కలిసి బీఆర్ఎస్వీ నాయకులు కలసి కేక్ కట్ చేయించారు. అలాగే తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్, మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో శిశుపాల్ తో కేక్ కట్ చేయించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్, దిలీప్ రెడ్డి, భరత్ గౌడ్, శ్రీకాంత్, కార్తీక్, తేజ, నందు, పండు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో ఆగస్టు పది దళితుల పాలిట బ్లాక్ డే - డి ఎస్ యం



మేడ్చల్ ఆగస్టు 10( నిజం చెపుతాం): ఆగస్టు పది తారిఖు చరిత్రలో దళితుల పాలిట బ్లాక్ డే అని డి ఎస్ యం అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. శనివారం నాడు మేడ్చల్ జిల్లా నాగా రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1950 ఆగస్టు పది న ఆనాటి రాష్ట్ర పతి బాబు రాజేంద్ర ప్రసాద్ దళితులు రిజర్వేషన్ పొందాలంటే కచ్చితంగా హిందూ మతం లోనే ఉండాలని ఉత్తర్వు ఇవ్వడం జరిగిందని.ఆ ఉత్తర్వు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే విధంగా ఉన్నప్పటికీ డెబ్బై ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వు ( ఎస్సి) ని రాజ్యాంగం నుండి తొలగించడం లేదు. దళితుల హక్కులను హరించిన రాష్ట్ర పతి ఉత్తర్వు జారీ చేసిన ఆగస్టు పది నాడు బ్లాక్ డే పాటిస్తున్నట్టు తెలిపారు.నేటికీ దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో దళితులను విభజించిన అగ్ర కుల పాలకుల కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అందుకు దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ (ఇండియా ) మద్దతు ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ముఖ్యంగా దళిత క్రైస్తవులను కేవలం ఓటు వరకే వాడుకుంటుందని ఆరోపించారు. అధికారంలో ఉన్న బిజెపి దళిత క్రైస్తవులకు వ్యతిరేకం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుపల్లి శ్యాంసుందర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సామాజిక చైతన్యం కోసం డి ఎస్ యం పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్ర పతి ఉత్తర్వు వల్ల జరుగుతున్న నష్టాన్ని దళితులకు తెలియజేస్తున్నమని, దళిత క్రైస్తవులు ఐక్యం కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యక్షుడు పి.సురేష్ బాబు,తో పాటు బి.ప్రసాద్, హరోన్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి స్నేహపూర్వక పర్యటన






భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రోటరీ క్లబ్ భద్రాచలం జిల్లా గవర్నర్ స్నేహపూర్వక పర్యటన సందర్భంగా హీల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభించటం జరిగింది. తరవాత స్థానిక రాఘవ నిలయంలో జరిగిన పార్తికేయుల సమావేశం లో గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ భద్రాచలం ఈ గ్రామీణ ప్రాంతం లో గత 37 సంవత్సరాలు గా చేస్తున్న చేవాలు కొనియాడారు అలాగే భద్రాచలం క్లబ్ జిల్లా నుంచి నా వంతు సహకారం అందిస్తాను అని చెప్పటం జరిగింది.ఈ కార్ర్యమంలో ప్రెసిడెంట్ దార బాలాజీ ,సెక్రటరీవిద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్,ఇమ్మిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ పి.శ్రీ మహాలక్ష్మీ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ రఫీ, వీరయ్య , మునికేశవ రావు, సుధాకర్ రెడ్డి, గుప్త,యశోద రాంబాబు, మధు, జాకరయ్య, అజయ్ కుమార్, నాగేశ్వరరావు, వసంత రావు, వైస్ ప్రసిడెంట్ అజీమ్ సభ్యులు చలపతి, పాషా,శేషుకుమార్, రామకృష్ణ,బాలు మహేంద్ర, ప్రసన్న ,నరసింహారావు,రాజశేఖర్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## ఖని :ఆర్టీసీ డిపోలో విహారయాత్రలకు, పెళ్లిళ్లకు రాయితీకి బస్సులు ఇవ్వబడును




రామగుండం ఆగస్టు 10, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, గోదావరిఖని ఆర్టీసీ డిపోలో.. ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రస్తుత శ్రావణమాసంలో అధిక పెళ్లిళ్లు, శుభ ముహూర్తాల దృష్ట్యా.. పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు విహారయాత్రలకు బస్సులు ఆన్ కాంట్రాక్ట్ పద్ధతిలో.. ఇచ్చే, బస్సులపై 10 శాతం రాయితీతో బస్సులను ఇవ్వబడును. ఇట్టి రాయితీ ఆగస్టు.05, నుండి సెప్టెంబర్ 03. వరకు ఇచ్చే బస్సులకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. కావున ఇట్టి సదా.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి. వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు: 99081 38 036 : 79898 479 27.